
నవతెలంగాణ
మెదక్
1
మంగళవారం | 08 అక్టోబర్ 2024 | www.navatelangana.com

పారిశుధ్యంతోనే రోగాలను నివారించొచ్చు

నవతెలంగాణ-జహీరాబాద్



పారిశుధ్యంతోనే జబ్బులను అరికట్టవచ్చని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని శాంతి నగర్ ప్రాంతంలో సోమవారం పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తడి, పొడి చెత్తను వేరువేరుగా పెట్టి సిబ్బందికి అందించాలన్నారు. చెత్తను రోడ్లపై గానీ, మురుగునీటి కాలువలపైలో పడొయద్దని విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ సంచులకు బదులుగా గోనెసంచులను వాడితే కాలుష్యాన్ని నివారించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శాంతి ఇన్‌స్పెక్టర్లు సంధ్యారాణి, రాజ్ కుమార్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీధి లైట్లను వెంటనే ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి



మర్రి ముచ్చాల గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో వీధి లైట్లు ఏర్పాటు కోసం పంచాయతీ కార్యదర్శికి సోమవారం వినతి పత్రం అందించారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో గత 8 నెలల నుంచి వీధిలైట్లు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతు న్నారని, వెంటనే విధి లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ పాలన వచ్చిన, ఏనాడు స్పెషల్ ఆఫీసర్ గ్రామానికి రాలేదని కనీస సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని తెలిపారు. రాత్రిపూట వీధుల గుండా, బతకమ్మ దసరా పండుగల సందర్భంగా మహిళలు బతుకమ్మ ఆడాలంటే కూడా భయపడే పరిస్థితి ఉన్నదన్నారు. వెంటనే గ్రామంలో వీధిలైట్లు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శులు బోడిగం సురేందర్ రెడ్డి, పాషికంటి బాలరాజు, బోడిగం రాంరెడ్డి ,గూడ వెంకటరెడ్డి, సుంచు మర్రయ్య, సుధాకర్, బిక్షపతి, నరేష్ లు పాల్గొన్నారు

కంకుల మిషన్‌లో పడి నుజ్జునుజ్జు అయిన చేయి

నవతెలంగాణ-మిరుదొడ్డి



ప్రమాదవశాత్తు కంకుల మిషన్‌లో చేయి పడి నుజ్జు నుజ్జు అయిన సంఘటన అక్బర్ పేట భూంపల్లి మండలంలో చోటు చేసుకుంది. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలంలోని ఖాజీపూర్ గ్రామానికి చెందిన తోల్ల చాంద్ పాషా (26) సోమవారం మొక్కజొన్న కంకుల మిషన్‌లో సంచులతో కంకులు మిషన్‌లో వేస్తుండగా సంచి మిషన్‌లోకి వెళ్ళింది. సంచి కోసం మిషన్‌లో చాంద్ పాషా చేయి పెట్టగా చేయి నుజ్జునుజ్జు అయి విరిగి గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన భూంపల్లి 108 సిబ్బంది నవీన్, పైలట్ మల్లేశం ప్రథమ చికిత్స అందించి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

ఏడుగురు జూదరుల అరెస్టు

రూ.5,470 నగదు, 7 సెల్ ఫోన్లు, 6 మోటార్ సైకిల్ స్వాధీనం

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



సిద్దిపేట టాస్క్ ఫోర్స్, దుబ్బాక పోలీసులు మెరుపు దాడి చేసి జూదం ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.5,470 నగదు, 7 సెల్ ఫోన్లు, 6 మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని పెద్ద చీకోడ్ గ్రామ శివారులో కొంతమంది కలిసి (అలుగుల్లా యాదగిరి, వనంపరుశురాం, మహమ్మద్ అన్వర్, ముత్తయ్యగారి రవి, పెంటం స్వామి, పెంటం దేవరాజ్, సంగోజు శ్రావణ్) జూదం ఆడుతున్నారని నమ్మదగిన మేరకు దుబ్బాక పోలీసులు దాడులు నిర్వహించి, కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, దుబ్బాక ఎస్సై గంగరాజు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్‌లలో, ఇళ్ళల్లో, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లకు 8712667445, 8712667446, 8712667447 సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

అంత్యక్రియలో పాల్గొన్న డీసీసీ కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-మనూర్



మండలంలోని బెల్లాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైనోళ్ల బస్వారాజ్ తల్లి మృతి చెందింది. ఈ విషయం తెలుసు కున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్ర శేఖర్ రెడ్డి సోమవారం ఆమె అంత్యక్రియలో పాల్గొన్నారు. ముందుగా ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లర్పిచారు. ఆయన వెంట నాయకులు దిగంబర్ రెడ్డి, సంగారెడ్డి తదితరులు ఉన్నారు.

చాకిరి వాగులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణ పరిధిలోని రంజోల్ పరిధిలో గల చాకిరి వాగులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. రూరల్ ఎస్ఐ వినయ్‌కుమార్ తెలిపిన వివ రాల ప్రకారం.. మృతుడి వయస్సు సుమారు 35 ఏండ్లు ఉంటుందన్నారు. నీటి ప్రవాహంలో కొట్టుకు రావడంతో మ ృతదేహం ముఖ భాగం కుళ్లిపోయిందన్నారు. మృతుడికి జీన్ పాయింట్, షర్ట్ ఉన్నాయి. ఇందుకు సంబంధించిన ఫోటోలను కర్ణాటక, మహారాష్ట్రలకు సైతం పంపించి విచారణ జరుపుతున్నట్టు ఎస్ఐ చెప్పారు. మృతదేహాన్ని జహీరాబాద్ కమ్యూనిటీ వైద్యశాలలో భద్రపరిచినట్లు తెలిపారు. ఆచూకీ తెలిస్తే రూరల్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలన్నారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

నవతెలంగాణ-సదాశివపేట

మండల పరిధిలో గల అంకెనపల్లిలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేశారు. సీఐ మహేష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. అంకెనపల్లి గ్రామంలో ఆంజనేయులుకు చెందిన పట్టా భూమిలో గల రేకుల షెడ్డులో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో ఎస్ఐ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకుని.. వారి వద్ద నుంచి రూ.17,090 నగదు, ఐదు సెల్ ఫోన్లు సీజ్ చేసినట్టు సీఐ తెలిపారు. ఐదుగురు నిందితులపై కేసు నమోదు చేసినట్టు చెప్పారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-ఝరాసంగం

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఝరాసంగం ఎస్ఐ నరేష్ తెలిపారు. సోమవారం ఝరా సంగంలోని ప్రధాన రహదారిపై చౌర స్తాలో ఇష్టానుసారంగా వాహనాలు నిలి పిన డ్రైవర్లకు హెచ్చరిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఎక్క డపడితే అక్కడ వాహనాలు నిలపడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడతా య న్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే జరిమానా విధిస్తామని హెచ్చరిం చా రు. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండాలన్నారు. మైనర్లు వాహనాలతో రోడ్లపైకి రాకుండా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలన్నారు.

మంగంపేటలో నూతన ముదిరాజ్ సంఘం



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మంగంపెట్ గ్రామ ముదిరాజ్ సంఘం నూతన కమిటీని సోమవారం ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా ఏగుల వెంకటేష్, ఉపాధ్యక్షులుగా చింతలచెర్వు బిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా ఆకుల ఆంజనేయులు, కోశాధికారిగా అబ్బుగారి రాములు, సలహా దారుల నియామక ప్రక్రియను నిర్వహించారు. నూతన ముదిరాజ్ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సంఘం ప్రతినిధులు ఆకాంక్షించారు.

హైకోర్టు ఆదేశాలతో...

చెర్వుల సమగ్ర సర్వే



- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధి నిర్ధారణకు నిర్ణయం
- మూడు నెలల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశం
- ఆర్డినెన్స్‌తో హైడ్రాకు మరిన్ని పవర్స్
- సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో 15 మండలాలు
- ఇప్పటికే చెర్వుల విస్తీర్ణంపై ప్రాథమిక రిపోర్టు

హైడ్రాకు చట్టబద్ధత ఏమిటీ..? పలు నిర్మాణాల కూల్చివేతకు సహేతుకత ఏమిటీ..? అని రాష్ట్ర హైకోర్టు ప్రశ్నించడంతో హైడ్రా యాక్టివిటీ కాస్త మందగించినట్టైంది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధి ఏమిటీ..? చెర్వులు, కుంటల విస్తీర్ణం ఎంత అనే సమగ్ర వివరాల్లేకుండా కూల్చివేతలు సరైంది కాదని కోర్టు చేసిన సూచనలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. హైదరబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) పరిధిలోని చెర్వులు, కుటంల సర్వే చేయాలని నిర్ణయించింది. చెర్వుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధి ఎంత వరకు ఉంది అనేది నిర్ధారించేందుకు సర్వే చేయాలని ఇరిగేషన్, రెవెన్యూ శాఖల్ని ఆదేశించింది. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూడు నెళ్ల కాలంలో సర్వే పూర్తి చేసి సమగ్ర నివేదికను తయారు చేయాలని కోరింది. సర్వే వివరాల్ని అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చాలని ఆదేశించింది. హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్న సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లోని 15 మండలాల్లో ఉన్న చెర్వులు, కుంటల్ని సర్వే చేయనున్నారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

15 మండలాల్లో చెర్వుల సర్వే

హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) చేపట్టిన అక్రమ నిర్మాణాల కూల్చివేత పెద్ద వివాదస్పదంగా మారింది. అయితే రాష్ట్ర హైకోర్టు చేసిన పలు సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చెర్వుల సర్వేకు పూనుకుంది. హెచ్‌ఎండీఏ పరిధిలో 7 జిల్లాలు, 70 మండలాలు, 1032 గ్రామాలున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలోని కొంత భాగం కూడా మెట్రోపాలిటన్ ప్రాంతంలో ఉంది. సంగారెడ్డి జిల్లాలో 8 మండలాలున్నాయి. సంగారెడ్డి, పటాన్‌చెర్వు, రామచంద్రాపురం, అమీన్‌పూర్, గుమ్మడిదల, జిన్నారం, కంది, హత్నూర మండలాలున్నాయి. మెదక్ జిల్లాలో మనోహరబాద్, తూప్రాన్, నర్సాపూర్, శివంపేట మండలాలున్నాయి. సిద్దిపేట జిల్లాలో మర్కుక్, ములుగు, వర్గల్ ఉన్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని 15 మండలాల్లోని వందలాది గ్రామాల్లో చెర్వులు, కుంటలున్నాయి. ముఖ్యంగా సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెర్వు, అమీన్‌పూర్, ఆర్‌సీపురం పరిధిలో పలు చెర్వులు పూర్తిగా ఆక్రమణకు గురయ్యాయి. అమీన్‌పూర్ మండలంలోని పెద్దచెర్వు, నాలాల్ని ఆక్రమించి బహుళ అంతస్తులు, వాణిజ్య సముదాయాలు, ఇళ్లు నిర్మించారు. వీటిలో కొన్నింటిని ఇటీవల హైడ్రా కూల్చి వేసింది. అయితే హైకోర్టు జోక్యం చేసుకుని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను విచారించింది. ఆ సందర్భంగా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేసింది. చెర్వుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధి ఎంత వరకు ఉన్నదనే వివరాలు ప్రభుత్వం వద్ద లేవు. కావున హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్న చెర్వుల్ని సర్వే చేయాలని ఆదేశించింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ ఎంత వరకు ఉందనేది సర్వే ద్వారా తేల్చాలి. అలా గుర్తించిన వివరాల్ని అధికారిక వెబ్‌సైట్‌లో పొందు పర్చనున్నారు. సర్వే కోసం మూడు నెలల సమయం ఇచ్చినందున హైడ్రా దూకుడు కూడా అప్పటి వరకు ఆగిపోయే అవకాశముందని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు.

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ గుర్తింపు

చెర్వుల్ని సర్వే చేసి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధి ఏమిటో గుర్తించాలని ప్రభుత్వం ఆదేశించింది. చెర్వు కోసం కేటాయించిన భూమిని శిఖం భూమి అంటారు. ఒక చెర్వు వానాకాలంలో పూర్తిస్థాయిలో నిండిన తర్వాత నీరు చేరిన నీటి మట్టం పరిధిని ఫుల్ ట్యాంక్ ట్యాంక్ అంటారు. ఎఫ్‌టీఎల్ దాటిన తర్వాత 30 మీటర్ల దూరాన్ని బఫర్ జోన్‌గా పిలుస్తారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధిలో అసైన్డ్ చేయబడిన పట్టా, లేదంటే పట్టా భూములుండ వచ్చు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధిలో పంటలు పండించుకోవచ్చు. కానీ..! ఏలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలో ఏలాంటి అనుమతులివ్వ కూడదు. అయినా విచ్చలవిడిగా నిర్మాణాలు జరిగినందున సర్వే చేసి చెర్వుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ను గుర్తించనున్నారు.

ఆర్డినెన్స్‌తో హైడ్రాకు పవర్స్

ఏజెన్సీగా ఉన్న హైడ్రాకు ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా మరిన్ని అధికారాల్ని కట్టబెట్టింది. బల్దియా చట్టంలో కొత్త సెక్షన్ చేర్చుతూ ఇటీవల ఆర్డినెన్స్ జారీ చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదించడంతో రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్న ప్రభుత్వ ఆస్తుల్ని సంరక్షించే లక్ష్యంగా ఆక్రమణదారులకు నోటీసులివ్వడం, విచారణ చేయడం, అక్రమణ నిర్మాణాల్ని కూల్చివేయడం కోసం అధనపు అధికారాల్ని కట్టబెట్టారు.

సర్వే పూర్తయ్యే వరకు హైడ్రాకు బ్రేక్

న్యాయస్థానం సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చెర్వుల సర్వేకు దిగడంతో హైడ్రా దూకుడుకు మూడు నెళ్ల పాటు బ్రేక్ పడింది. హెచ్‌ఎండీఏ పరిధిలోని చెర్వులు, కుంటల్ని సర్వే చేయడంతో పాటు పూర్తి వివరాల్ని వెబ్‌సైజ్‌లో పొందు పర్చాలి. ఇందు కోసం కనీసం మూడు నెలల సమయమైనా పడుతుందని బావిస్తున్నారు. అందుకే సర్వే బాధ్యతలు అప్పజెప్పిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు మూడు నెలల సమయమిచ్చి సర్వే చేయాలని ఆదేశించారు. అప్పటి వరకు హెచ్‌ఎండీఏ పరిధిలోని 15 మండలాల్లోని చెర్వుల్లోని ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న అక్రమ నిర్మాణాల జోలికి వెళ్లే పరిస్థితి ఉండదంటున్నారు. సర్వే నివేదిక అందాక మాత్రం హైడ్రా మరింత దూకుడుగా వ్యవహారించే అవకాశముంది.

చెర్వులు సమగ్ర సర్వే: యేషయ్య, ఐబీ ఈఈ

హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్న ప్రాంతాల్లోని చెర్వుల్ని సర్వే చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. రెవెన్యూ, ఇరిగేషన్, ల్యాండ్ సర్వే, మున్సిపాలిటీ, రెవెన్యూ శాఖల సమన్వయంతో సర్వే చేసి నివేదిక ఇవ్వాలని చెప్పారు.

తెల్లాపూర్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- మున్సిపాల్టీ కార్యాలయంలో రికార్డుల పరిశీలన
- మున్సిపల్ కమిషనర్‌పై ఆగ్రహం..?

నవతెలంగాణ-రామచంద్రాపురం



తెల్లాపూర్ మున్సిపాల్టీ కార్యాలయాన్ని సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సకాలంలో పన్నులను వసూలు చేయాలని అధికారులకు సూచించారు. పలు విషయాలపై మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చెత్త డంపింగ్ యార్డ్‌కు 5 ఎకరాలు కేటాయించిందని అందులో పొడి చెత్త, తడి చెత్త ఎందుకు వేరు చేయడం లేదని కమిషనర్ ను ప్రశ్నించారు. మాన్యువల్‌గా ఎలాంటి అనుమతులను మంజూరు చేయొద్దని అధికారులకు నిర్దేశించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించడం ముఖ్యమని అధికారులకు తెలిపారు. ఎల్ఆర్ఎస్ రికార్డులను సమీక్షించి వాటిపై పలు సూచనలు చేశారు. టాక్స్‌లను సకాలంలో వసూలు చేయాలని దాని వలన మునిసిపాల్టీలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని తెలిపారు. పారిశుద్ధ విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఇందులో ప్రజలను భాగస్వాములను చేసి పట్టణాన్ని శుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. మున్సిపాల్టీలో విలీనమైన కొత్త గ్రామాలకు సంబంధించిన రికార్డులను వెంటనే మున్సిపల్ కార్యాలయంలో స్వాధీనం చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. చెరువుల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. కుటుంబ డిజిటల్ కార్డు సర్వే ను పర్యవేక్షించారు.

సమాచారం ఇవ్వడం లేదు..

మున్సిపల్ కార్యాలయంలో జరిగే కార్యక్రమాల విషయంలో తమకు సమాచారం ఇవ్వడం లేదని మున్సిపల్ చైర్‌పర్సన్ మల్లెపల్లి లలిత కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా ఉన్నత అధికారులు వచ్చినా కమిషనర్ ప్రజా ప్రతిని ధులమైనా తమకు సమాచారం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపాన్ని సందర్శించారు. కళ్యాణ మండపాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి క ృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి దేవజా, మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, తహసీల్దార్ సంగ్రామ్‌రెడ్డి, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సీడీసీ చైర్మెన్‌గా గడీల రాంరెడ్డి ప్రమాణ స్వీకారం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీజీఐఐసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి

నవతెలంగాణ-సదాశివపేట



సీడీసీ చైర్మెన్‌గా గడిల రాంరెడ్డి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. సదాశివపేట మండల పరిధిలోని మద్దికుంట చౌరస్తాలో గల కింగ్స్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌలికల సదుపాయాల సంస్థ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి సమక్షంలో ఆయన ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. కమిటీ సభ్యులు సమన్వయంతో ముందుకు సాగాలని, రైతుల సమస్యలను పరిష్కరిస్తూ రైతులకు అండగా నిలవాలనిన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఇచ్చిన మాట ప్రకారం.. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, గృహ జ్యోతి, రూ.500 కే గ్యాస్ సిలిండర్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరై.. గడిల రాంరెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిసారు. అనంతరం చైర్మెన్‌గా ఎన్నికైన రామ్‌రెడ్డిని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జయా రెడ్డి, రాష్ట్ర నాయకుడు తోపాజి అనంత కిషన్, చేర్యాల ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ సదాశివపేట పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మండల ఉపాధ్యక్షుడు దస్తూరి విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాంకులు పొందిన విద్యార్థులకు అభినందనలు

- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిద్దిపేట కేఆర్ ఇంజినీరింగ్ అండ్ గైడెన్స్ సంస్థ ద్వారా శిక్షణ పొందిఐఐటి, ఎన్ఐటిల్లో సీట్లు సాధించిన సుమారు 200 మంది విద్యార్థులను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేఆర్ కేరీర్ గైడెన్స్ సెంటర్‌ను 2020 లో ప్రారంభించాననీ, కొంత సంశయం ఉండేదనీ, కానీ తొందరగానే మంచి ఫలితం సాధించిందనీ అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాములు ఒక వైపు తన ఉద్యోగం చేసుకుంటూనే ఉచితంగా విద్యార్థులకు ఈ సేవ చేయడం అభినందనీయమని అన్నారు. రాములుని ఆదర్శం గా తీసుకువాలని, సమాజం లోని పేద విద్యార్థులకు సేవ చేయాలని సూచించారు. కేరీర్ గైడెన్స్ లో చేరి మంచి ఫలితం సాధించారని, నారాయణ, శ్రీ చైతన్య లాంటి సంస్థల్లో విద్యార్థులు లక్షల రూపాయలు ఖర్చు చేసి ఐఐటిలో శిక్షణ పొందుతున్నారని అన్నారు. అలాంటి శిక్షణ, గైడెన్స్ స్థానికంగా లభించడం అభినందనీయమని అన్నారు. సిద్దిపేట కు మంచి పేరు తీసుకరావాలని విద్యార్థులకు సూచించారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

- యుద్ధాలను ఆపి శాంతిని నెలకొల్పాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-సంగారెడ్డి



పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, యుద్ధాలను ఆపి శాంతి నెలకొల్పాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా సోమవారం సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. ఇజ్రాయిల్ గతేడాది నుంచి పాలస్తీనా భూభాగాల పైన, లెబనాన్ పైన ఆసుపత్రులు, పాఠశాలలు, మసీదుల పై వైమానిక భూతల దాడులు చేస్తూ.. వేలాది మందిని చంపుతున్నదన్నారు. ఇరాన్ అధ్యక్షుడిని కూడా చంపిందన్నారు. ఈ విధంగా పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తలు పెంచుతున్నదన్నారు. ఇజ్రాయిల్‌కు అమెరికా ఆయుధాలు సప్లై చేసి ఈ యుద్ధాలకు కారణం అవుతు న్నదని ఆరోపించారు. దీనివల్ల భారతదేశంలో ధరలు పెరిగి సామాన్య ప్రజలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లోకి పోయే పరిస్థితి ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా భారత్‌కు పశ్చిమాసియా దేశాల నుంచి ఆయిల్ దిగుమ తులు ఎక్కువగా జరుగుతున్నా యని, ఈ ప్రాంతంలో ఈ యుద్ధం పెరిగితే ఇక్కడ ప్రజల పరిస్థితి మరీ దారుణంగా ఉంటుందన్నారు. తక్షణమే ఇజ్రాయిల్ దాడులు ఆపాలం టూ సీపీఐ (ఎం) దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చిం దన్నారు. శాంతిని కాపాడాలని ప్రజలు ఈ యుద్ధాలను వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు, యాదగిరి, రేవంత్, నాయకులు అశోక్, కృష్ణ, రాజయ్య, సీపీఐ నాయకులు మహబూబ్ ఖాన్, ఎస్‌యూసీఐ నాయకులు దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

'మంజీరా జలాలు' సంగారెడ్డి జిల్లా ప్రజల హక్కు

- ఖేడ్ ప్రాంత ప్రజలకు సాగు, తాగుకు ఇవ్వాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాణిక్, సాయిలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



మంజీర నది జలాలు సంగారెడ్డి ప్రజల హక్కు అని.. ఈ నీటిని నారాయణఖేడ్ ప్రాంత ప్రజలకు సాగు, తాగు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్, జి సాయిలు అన్నారు. సీపీఐ(ఎం)నారాయణఖేడ్ ఏరియా ద్వితీయ మహాసభలు సోమవారం నారాయణఖేడ్ పట్టణంలో జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా నాయకులు జి.సాయిలు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మానిక్, సాయిలు మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో పేరుకు మాత్రమే మంజీరా నది ఉన్నదని.. కానీ ఈ ప్రాంతంలోని భూములు బీడు వారుతున్నాయన్నారు. బంగారు పంటలు పండే సారవంతమైన భూములు సైతం నీరు లేక సాగుకు దూరంగా ఉంచాల్సిన దుస్థితి నెలకొన్నదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నదన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదన్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెద్దఎత్తున పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నదన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకిక విలువలపై దాడి చేస్తున్నదన్నారు. ఈ దాడిని ప్రజలందరూ కలిసి ప్రతిఘటించాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలన్నారు. అర్హులందరికీ రెండు లక్షల రుణమాఫీచేయాలని డిమాండ్ చేశారు.. పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు నిర్మించి ఇవ్వాలని, కనీస వేతనాలు రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ మహాసభలో ఏరియా కార్యదర్శి రమేష్, పార్టీ నాయకులు అరుణ్, సతీష్, సంగ్రామ్, అభినవ్, చరణ్, సంతోష్, రాములు, మైపాల్, శ్రీనివాస్, కాన్షీరాం, బస్వరాజు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలి

కలెక్టర్‌కు సీఐటీయూ వినతి

నవ తెలంగాణ-మెదక్ టౌన్



గ్రామపంచాయతీ కార్మికులకు తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్ సెల్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం వేతనాలు చెల్లించకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. రెండవ పీఆర్సి పరిధిలోకి గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమైన పండుగలు బతుకమ్మ, దసరాకు కూడా పంచాయతీ కార్మికులు సెలవు లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పొద్దున లేస్తే రాత్రి వరకు గ్రామాలను అందంగా ఉంచుతున్న పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం మొండి చేయి చూపిస్తుందన్నారు. గతంలో మంచి నీటి సరఫరా మిషన్ భగీరథ కార్మికుల ద్వారానే జరిగేది. అది సాధ్యం కాకపోవడంతో గ్రామాలలో మంచినీటి సరఫరాను 2023 జనవరి నుంచి గ్రామ పంచాయతీలకు అప్పగించారు. ఆనాటి నుంచి ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పంచాయతీలలో పని చేస్తున్న పంపు ఆపరేటర్లు ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. వీరి సేవలను కూడా ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. విలేజ్ వాటర్ అసిస్టెంట్లుగా నియమిస్తున్న వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి పర్మినెంట్ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది. కానీ కాంగ్రెస్ అధికారం చేపట్టి పది నెలలు గడుస్తున్నప్పటికీ పంచాయతీ కార్మికులను గుర్తించడం లేదన్నారు. కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. వారిని ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. వారి ఆశలు నిరాశలైనాయన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా, గ్రావిటీ వంటి సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికులకు కనీసం రూ.20 వేల ఆర్థిక సహాయం ప్రభుత్వం అందించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డులను ప్రభుత్వం వెంటనే ఇవ్వాలన్నారు. తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాలు, రంగనాయక్, మల్లేశం, శివయ్య శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నార్సింగ్ ఆనంద్‌పై ఖేడ్ డీఎస్పీకి ఫిర్యాదు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఘాజియాబాద్‌కు చెందిన యతి నార్సింగ్ ఆనంద్‌పై కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని ఎంఐఎం అధ్యక్షులు ముహీద్ పటేల్ నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డికి సోమవారం ఫిర్యాదు చేశారు. యతి నార్సింగ్ ఆనంద్ చేసిన అనుచిత వ్యాఖ్యల వీడియోలను వెంటనే సామాజిక మాధ్యమాల నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలనికోరారు. 'మన దేశం అన్ని కులాలు, మతాలు కలిసిమెలిసి ఉండే భారతదేశం. యతి నార్సింగ్ ఆనంద్ వంటి వ్యక్తులు చిచ్చు పెట్టే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం' అని అన్నారు.. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ సర్పంచ్ నజీబ్, ఎంఐఎం నాయకులు మజహర్, జబర్, ముక్తార్, అంజెద్ తదితరులు పాల్గొన్నారు.

డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్



నిజాంపేట్ మండలం శాఖాపూర్ గ్రామంలో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి సోమవారం ఆవిష్కరించార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, సామాజిక రాజకీయ హక్కుల, భారతదేశ రాజ్యాంగం వ్యవస్థాపన కోసం కృషి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ చౌహాన్, పండరిరెడ్డి, లింగారెడ్డి మాజీ ఎంపీటీసీ, శివ రాథోడ్, రాధాకిషన్ సెట్, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చౌటకూర్ ప్రజావాణిలో ఒకటే వినతి

నవతెలంగాణ-చౌటకూర్

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో పౌతి మార్పునకు సంబంధించి ఒక్క వినతి మాత్రమే వచ్చిందని తహసీల్దార్ ఈశ్వరా రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగరాజు, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నల్లపోచమ్మ ఆలయంలో పీడీఓ పూజలు

నవతెలంగాణ-మనూర్

మండలంలోని బోరంచ గ్రామంలో గల నల్ల పోచమ్మ ఆలయంలో సంగారెడ్డి పీడీఓ జ్యోతి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు అమెకు ఘనస్వాగతం పలికారు. ప్రసిద్ధి గాంచిన ఆలయంలో మొక్కులు చెల్లించుకోడం సంతోషంగా ఉన్నదని ఆమె అన్నారు. అర్చకులు కూడా భక్తులకు మంచి సంప్రదాయ ప్రకారం పూజలు చేయడం బాగుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగలిగిద్దా ఎంపీడీఓ మహేష్ రావు తదితరులు ఉన్నారు.



ప్రమాదకర విద్యుత్ తీగలను తొలగించాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని వడ్డీ గ్రామంలో ప్రమాదకరంగా ఇంటిపై ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని గ్రామస్తుడు మండల ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా తహసీల్దార్ భూపాల్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యల గురించి ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కాగా ప్రజావాణికి హాజరుకాని విద్యుత్, వ్యవసాయ, ఆర్అండ్‌బి, వైద్య, వివిధ శాఖల అధికారులపై చర్యల నిమిత్తం జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపనున్నట్టు చెప్పారు.



బతుకమ్మ, దసరా ఏర్పాట్ల కోసం రూ.25వేల సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మాదారం పంచాయతీ గ్రామంలో బతుకమ్మ, దసరా పండుగలకు సంబంధించి ఏర్పాట్లు, లైటింగ్, సౌండ్ సిస్టం కోసం మాజీ సర్పంచ్ సరితా సురేందర్ గౌడ్ రూ.25,000 సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో నవీన్ కుమార్, బీఆర్ఎస్ అధ్యక్షులు గణేష్, అరేందర్ గౌడ్, రమేష్ కారోబార్ నర్సింగరావు శంకర్ పాల్గొన్నారు.



సీడీసీ చైర్మెన్‌గా శుభాకాంక్షలు తెలిపిన సంగమేశ్వర్

నవతెలంగాణ-సదాశివపేట

సీడీసీ చైర్మెన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గడిల రామ్‌రెడ్డికి సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఇంచార్జ్ కోల్కూరి సంగమేశ్వర్ యాదవ్ సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

లలితా దేవిగా ముమాదేవి

నవతెలంగాణ-రాయికోడ్

మండల కేంద్రమైన రాయికోడ్‌లోని ఉమాదేవి ఆలయంలో అమ్మవారు సోమవారం లలితా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో భక్తిశ్రద్ధలతో భజన కీర్తనలు ఆలపించి పూజలు చేశారు.

జంగంపేటలో దుర్గాభవాని పూజలు

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని జగంపేట పంచాయతీ గ్రామంలో మా దుర్గాభవానికి సోమవారం లలితా త్రిపురా సుందరి దేవిగా అమ్మవారి పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతీరోజు ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-సదాశివపేట

బీజేపీ జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో సదాశివపేట పట్టణంలో పార్టీ సభ్యత్వ నమోదు డ్రైవ్ కార్యక్రమాన్ని స్థానిక గాంధీ చౌక్ వద్ద సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేశ్‌పాండే హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుచంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం!

రహదారిపైకి చేరిన మొరం తొలగించకపోవడంతో బైక్ అదుపు తప్పి రెండ్రోజుల క్రితం ప్రమాదం

ఇద్దరి యువకుల దుర్మరణం

- ఘటన రోజు ఓ యువకుడు.. సోమవారం మరో యువకుడు మృతి
- మరో యువకుడి పరిస్థితి విషమం
- ఘటనకు కారణమైన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి : మృతుల కుటుంబీకులు

నవతెలంగాణ-జోగిపేట

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఇద్దరి యువకులు ప్రాణాలు కోల్పోయారు. మరో యువకుడి పరిస్థితి విషమంగా ఉంది. జాతీయ రహదారికి అనుకొని ఉన్న అందోలు పెద్ద చెరువు సుందరీకరణ పనులు జరుగుతున్నాయి. ఈ పనుల్లో భాగంగా చెరువు కట్టపై మొరం వేసే పనులను చేపడుతున్నారు. ఈనెల 4న వర్షం కురవడంతో కట్టపై వేసిన మొరం వరద నీటికి రహదారిపైకి చేరింది. కట్టపై నుంచి జారీన మొరం రహదారికి సగభాగం వరకు చేరుకుని.. ప్రమాదకరంగా తయారైంది. అయితే ఆ మరుసటి రోజు (ఈనెల ఐదున శనివారం) రహదారిపై పడిన మట్టిని తొలగించలేదు. దాంతో ఆ రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మట్టి తొలగించకపోగా, ఆ రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు కనీసం భారీకేడ్‌లను కూడా ఏర్పాటు చేయలేదు. కట్ట పనుల్లో భాగంగా సీసీ సైడ్ వాల్ చేపడుతున్న సమయంలో మాత్రం అటు వైపు వాహనాలు రాకుండా సదరు కాంట్రాక్టర్ పనులకు ఇబ్బంది కలుగకుండా భారీకేడ్‌లను ఏర్పాటు చేసుకుని పనులను చేపట్టారు. అయితే ఈనెల 5న శనివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరగడంతో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. అదే రోజు ఓ యువకుడు మృతిచెందగా, ఈనెల 6న మరో యువకుడు మృతి చెందాడు. మరో యువకుడు హైదరాబాదు అపోలో ఆసుపత్రిలో విషమ పరిస్థితిలో ఉన్నాడు. కాగా కాంట్రాక్టర్ తనపైకి ప్రమాద ఘటన వస్తుందోనన్న భయంతో ఆదివారం ఉదయం భారీకేడ్‌లు పెట్టి రోడ్డుపై పడిన మట్టిని తొలగించే పనులను హడావిడిగా చేపట్టేశాడు. రోడ్డు ప్రమాద ఘటనలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వ్యవహరించడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని, ఇద్దరు యువకులు మృత్యువాతకు కారణమైన సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొవాలని మృతుల కుటుంబీకులు, స్థానికులు కొరుతున్నారు.



(ఫైల్)

శనివారం మరో యువకుడు మృతి..

ఈనెల 5న జరిగిన రోడ్డు ప్రమాదంలో తెనుగు వంశీ, బరుడి లక్ష్మినారాయణ, పులుగం వర్షిత్ అనే యువకులు తీవ్రంగా గాయపడ్డారు. తెనుగు వంశీని సంగారెడ్డి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందగా, బరుడి లక్ష్మినారాయణ అసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. మరో యువకుడు ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. లక్ష్మినారాయణ సంగారెడ్డి ప్రయివేటు అసుపత్రిలో చికిత్సపొందగా పరిస్థితి విషమించడంతో ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని నిమ్స్ అసుపత్రిలో చికిత్స పొందుతుండగా మృతి చెందాడు. దీం తో సోమవారం ఉదయం జోగిపేట అసుపత్రిలో పోస్టు మార్టం చేసి అంత్యక్రియలు నిర్వహించారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ మొగులయ్య తెలిపారు.



ఖేడ్‌లోని బట్టల దుకాణంలో పల్లవి ప్రశాంత్ సందడి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణాఖేడ్ మండల హన్మంత్‌రావుపేట్ గ్రామానికి చెందిన శ్రీనివాస్, శ్రీమాన్ నూతన ఫ్యాషన్ క్లాబ్ రెడీమెంట్‌లో బిగ్‌బాస్-7 విన్నర్ పల్లవి ప్రశాంత్ సోమ వారం సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. యువతకు తక్కువ ధరలోనే బెస్ట్ క్వాలిటీ కలిగిన డ్రెస్సులు ఫేమస్ ఫ్యాషన్ హబ్‌లో దొరుకుతున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లాభార్జన కాకుండా సేవా ధృక్పథంతో ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని యువత వదులుకో వద్దన్నారు. ఈ కార్యక్రమంలో స్ట్రీట్ చిల్డ్రన్ ఫౌండేషన్ అధ్యక్షులు రాజేష్, తాజా మాజీ సర్పంచులు, మాజీ ఎంపటీసీలు, ప్రజాప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా జగన్మోహన్ రెడ్డి!

- వైస్ చైర్మెన్‌గా సత్యనారాయణ!
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

నవతెలంగాణ-జోగిపేట



ఎట్టకేలకు జోగిపేట మార్కెట్ కమిటీ పాలకవర్గానికి గ్రీన్ సిగ్నల్ పడింది. గత కొన్ని రోజులుగా చైర్మెన్ పదవి కోసం పోటీదారులు ఎక్కువగా ఉండడంతో మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఎంపిక తలనొప్పిగా మారింది. చివరకు అందోల్ మండలం నేరేడుగుంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.జగన్ మోహన్‌రెడ్డి పేరు ఖరారు చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. వైస్ చైర్మెన్‌గా టేక్మాల్ మండలం ధనూర గ్రామానికి చెందిన సత్యనారాయణను ఎంపిక చేశారు. ఈనెల 6న మార్కెట్ కమిటీ పరిధిలోకి వచ్చే అందోల్, పుల్కల్, చౌటకుర్, టేక్మాల్ మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సదాశివపేట శివారులో ఓ ఫామ్‌హౌస్‌లో మంత్రి దామోదర్ సమక్షంలో చర్చలు జరిపారు. నాయకుల నుంచి ఏకాభిప్రాయం కోసం పోటీదారుల పేర్లు, డైరెక్టర్ల పేర్లు చర్చించారు. డైరెక్టర్లకు సంబంధించి ఆయా మండలాలకు చెందిన ముఖ్య నాయకులు తమ తమ నాయకుల పేర్లను ఏకగ్రీవంగా తెలిపారు. వైస్ చైర్మెన్, డైరెక్టర్ల పేర్లు నాయకులు మధ్య ఈక అభిప్రాయం రావడంతో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. చైర్మెన్ ఎంపికలో ఎవరికివారు పట్టు విడవకపోవడంతో ఆ సమావేశంలో నిర్ణయం తీసుకోలేకపోయారు. చైర్మెన్ రేస్‌లో మందోల్ మండలం నుంచి ఐదుగురు తీవ్ర పోటీపడ్డారు. అందులో డాకూర్ గ్రామ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, అదే గ్రామానికి చెందిన అక్సానిపల్లి పీఏసీఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, నేరేడుగుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎం.జగన్ మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి, అల్మాయిపేట మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డిలు పోటీపడ్డారు. ఐదు మంది పోటీదారులను అదే రోజు.. మంత్రి నివాసానికి పిలిపించుకొని వారితో మాట్లాడారు. సోమవారం ఉదయం మంత్రి దామోదర్ రాజనర్సింహ జగన్ మోహన్ రెడ్డి పేరు ఫైనల్ చేసినట్టు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. దాంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు చైర్మెన్‌ను శాలువా పూలమాలతో సన్మానాలు చేస్తున్నారు. అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

ప్రయోగాత్మక అనుభవం.. నైపుణ్యాలను పెంపొందిస్తుంది

నవతెలంగాణ-పటాన్‌చెరు



విద్యను ప్రయోగత్మకంగా, స్వీయ అనుభవాన్ని పెంపొందించేలా నేర్చుకుంటే అది విద్యార్థుల నైపుణ్యాల మెరుగుదలకు దోహదపడు తుందని, వారిని ఆయా రంగాలలో నిపుణులుగా తీర్చిదిద్దుతుందని రాఫ్ట్ సంస్థ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని అప్లయిడ్ సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో 'చికిత్సలో ఔషధాలను వాడేటప్పుడు అంతర్దృష్టులు-భావోద్వేగాలు' అనే అంశంపై సోమవారం రెండు రోజుల కార్యాచరణ ఆధారిత వర్క్‌షాపును ప్రారంభించారు. రాఫ్ట్ ప్రతినిధులు మానసిక శాస్త్ర విద్యార్థులను పది మందిని ఒక జట్టుగా విభజించి, మానవ చిక్కులు, డయాఫ్రాగ్మాటిక్ బ్రీతింగ్‌తో గైడెడ్ ఇమేజరీ, భావ ప్రకటనా నైపుణ్యాలు, పాత్ర పోషణ, కౌన్సెలింగ్‌లో సూక్ష్మ నైపుణ్యాలు, స్వీయ-ప్రతిబింబ చక్రం, ఆశ్చర్యకర అంశాలు వంటి కార్యకలాపాల్లో వారిని నిమగ్నం చేశారు. అందులో పాల్గొనే వారికి ఆచరణాత్మక కౌన్సెలింగ్ నైపుణ్యాలను పెంపొందించడానికి, భావోద్వేగ ప్రతిబింబాన్ని మెరుగుపరచడానికి, వ్యక్తుల మధ్య సంభాషణ కొనసాగించేలా దీనిని రూపొందించారు. నేటి సాయంత్రం వరకు నిర్వహించనున్న ఈ కార్యశాలలో ప్రియమైన వ్యక్తికి, పెంపుడు జంతువుకు లేదా వారు కోల్పోయిన వ్యక్తికి లేఖ రాయడం ద్వారా, వారి భావోద్వేగ విడుదల ఎలా ఉంటుందో అనుభవపూర్వకంగా వివరించడంతో పాటు ఆచరణాత్మకంగా వివరిస్తారు. ఈ కార్యశాల వారిపై చూపిన ప్రభావాన్ని కూడా అంచనా వేస్తారు. ఈ వర్క్‌షాపును మానసిక శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ దుర్గేష్ నందినీ, డాక్టర్ శ్రీ స్నిగ్ధ దిట్ట కవి సమన్వయం చేస్తున్నారు.

ప్రజావాణి పట్ల అధికారుల నిర్లక్ష్యం

నవతెలంగాణ-ఝరాసంగం



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ నీరుగారుస్తున్నారు. ప్రజలు వివిధ సమస్యలతో హైదరా బాద్, జిల్లా కేంద్రాలకు వెళ్లకుండా మండల కేంద్రంలోనే పరిష్కరించే విధంగా తగుచర్యలు తీసుకోవాలని ఆదేశాలు స్పష్టటికీ ఇక్కడి అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. సోమవారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఎంపీడీవో సుధాకర్, ఏపీఎం బాలకృష్ణ హాజరయ్యారు. 12 గంటల సమయానికి నాయబ్ తహసి ల్దార్ యాసిన్ నెమ్మదిగా వచ్చారు. మిగతా ఏ ఒక్క శాఖ అధికారులు పాల్గొనలేదు. ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఒక్క ఫిర్యాదు కూడా రాలేదని అధికారులు పేర్కొన్నారు. దీన్నిబట్టి చూస్తే అధికారులు గ్రామాల్లో ప్రజావాణిపై ప్రజలకు అవగాహన కల్పించడం లేదని తెలుస్తోంది.

నర్సింగ్ కోర్సుతో మెరుగైన ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



నర్సింగ్ కోర్సు చదివిన వారికి ప్రయివేటు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన ఉద్యోగ అవకాశాలు ఉంటాయని దేవి నర్సింగ్ స్కూల్ విద్యాసంస్థ చైర్మెన్ శ్రీనివాసరావు, కరెస్పాండెంట్ శ్రీవాణిలు అన్నారు. మండలంలోని ముత్తంగిలో దేవి నర్సింగ్ స్కూల్ విద్యాసంస్థను స్థాపించి 20 ఏండ్లు పూర్తి అయిన సందర్భంగా ల్యాంప్ లైట్ కంపింగ్ సెర్మోని ఆవిర్భావ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ.. ఈ విద్యాసంస్థల్లో జీఎన్ఎం కోర్స్ పూర్తి చేసి ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగాల్లో స్థిరపడిన పూర్వపు విద్యార్థులను ఆహ్వానించి వారిని అభినందించారు. చదువులో రాణిస్తేనే ఉన్నత శిఖరాలకు అధిరోహించవచ్చన్నారు నర్సింగ్ కోర్సులు చదివిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ, ప్రవేట్ హాస్పిటల్స్‌లో మెరుగైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. అందుకు ఈ కాలేజీలో జీఎన్ఎం కోర్స్ పూర్తి చేసి ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల్లో స్థిరపడి ఈ వేడుకల్లో పాల్గొంటున్నారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని చెప్పారు. కళాశాల టాపర్స్ ఫాతిమా, దుర్గమ్మ, రాధిక, పూజ లను అభినందిస్తూ మేమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవి నర్సింగ్ స్కూల్ డైరెక్టర్ ప్రభ చౌదరి, మాధవి, ప్రసన్న ప్రిన్సిపల్ సౌజన్య, కాలేజ్ స్టాఫ్, సిబ్బంది దీప్తి, చందన, ప్రవీణ, శ్వేత, రోష్లిన్,, రతన కుమారి, శేషు తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లి ఏఎంసీ చైర్మెన్‌గా లక్ష్మి లక్ష్మి శేషారెడ్డి!

నవతెలంగాణ-వట్‌పల్లి



వట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ పదవీ కాలం ఏడాదిన్నర క్రితమే పూర్తయింది. నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలనుకున్నప్పటికీ.. ఓసి మహిళకు రిజర్వు కావడం, అందులో పోటీ ఎక్కువగా ఉండడంతో అప్పటి బీఆర్ఎస్ చైర్మెన్‌ల ఎంపికను పక్కన పెట్టింది. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి రావడంతో.. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌ల ఎంపికకు పచ్చజెండా ఊపింది. అయితే మార్కెట్ చైర్మెన్ పదవీపై ఎంతోమంది ఆశలు పెంచుకొని.. మంత్రి ఆశీస్సులు తమకే దక్కుతున్నాయంటూ ప్రచారం కూడా చేసుకున్నారు. కానీ ఎట్టకేలకు అందోల్ నియోజకవర్గం లోని అల్లాదుర్గం మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన కొల్లూరు లక్ష్మి శేషారెడ్డిని వట్‌పల్లి ఏఎంసీ చైర్మెన్‌గా మంత్రి దామోదర రాజనర్సింహ ఫైనల్ చేసినట్టు విశ్వసనీయ సమాచారం. ఇదే విషయమై రెండ్రోజుల్లో మంత్రి అధికారిక ప్రకటన విడుదల చేస్తారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

ఖాజిపల్లిలో అక్రమ కట్టడాల కూల్చివేత

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని పారిశ్రామిక పంచాయతీ గ్రామమైన ఖాజీ పల్లిలో ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన ఇండ్లను తహసీల్దార్ బిక్షపతి ఆదేశాలతో కూల్చివేసినట్టు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ తెలిపారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానికంగా 18 సర్వేనెంబర్‌లో నాలుగు అక్రమ కట్టడాలను కూల్చివేసినట్టు ఆయన తెలిపారు. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టితే తమ దృష్టికి తీసుకురావాలని స్థానికులకు సూచించారు. ప్రభుత్వ ఆస్తులను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

రాక్‌పూల్ యాజమాన్యం మొండి వైఖరి వీడాలి



నవతెలంగాణ-కోహిర్

మండలంలోని రాక్‌పూల్ పరిశ్రమ యాజమాన్యం 8 నెలలు గడుస్తున్నా వేతన ఒప్పందం చేయకపోవడం సరికాదని.. వెంటనే ఈ మొండి వైఖరి వీడి వేతన ఒప్పందం చేయాలని యూనియన్ అడ్వైజర్, సీఐటీయూ క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. కాగా పరిశ్రమ వైఖరిని నిరసిస్తూ సోమవారం 11వ రోజు నల్ల బ్యాడ్జీలు, రిబ్బన్లు ధరించి గేట్ వద్ద కార్మికులు నిరసన తెలిపారు. అనంతరం డ్యూటీలకు హాజరయ్యారు. ఈ నిరసనలో మహిపాల్ పాల్గొని మాట్లాడుతూ.. యాజమాన్యం వేతన ఒప్పందంపై నాన్చుడు ధోరణి వైఖరి మార్చుకోవాలన్నారు. వెంటనే వేతన ఒప్పందం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులు ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శివరమరావు, సంఘమేశ్వర్, జైపాల్ రెడ్డి, నరేష్ గౌడ్, అబ్దుల్ లతీఫ్, దౌలప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-పుల్కల్



తొమ్మిది రోజులపాటు నవరాత్రుల ఉత్సవాల్లో సోమవారం ఆరోరోజు బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒకదగ్గరికి చేర్చి.. జానపద పాటలతో మహిళలు బతుకమ్మ ఆడారు. అనంతరం మహిళలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కాగా చెరువు కట్టల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు అన్ని ఏర్పాటు చేశారు.



జోగిపేట : జోగిపేట పట్టణంలోని ఆయా చౌరస్తాల వద్ద బతుకమ్మలను ఉంచి మహిళలు సంబురంగా బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. స్థానిక మార్కెట్ యార్డులో బతుకమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక బృందావన్ కాలనీలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు డీజే పాటలకు కోలాటాలు ఆడారు. అనంతరం అందోళ పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు.

విరాళంగా ఇచ్చిన భూమిపై వివాదం

నవతెలంగాణ-పటాన్‌చెరు



మండలంలోని పాటి గ్రామంలో రోడ్డు కోసం కేటాయించిన సర్వే నంబర్ 312 వివాదాస్పదం అయింది. పాటి గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల నిమిత్తం రోడ్డు పనులు కొనసాగుతుండడంతో అదే గ్రామానికి చెందిన ప్రతిమారెడ్డి తనదంటూ వివాదానికి దిగింది. పాటి గ్రామస్థులు సదరు భూమి 2023లో స్థలం పట్టేదారులు ఎం.మచ్చేందర్, రాజేశ్వరి ఈ విషయంపై వివరణ ఇస్తూ.. సదరు భూమి 2023లో గ్రామాభివృద్ధి కోసం విరాళంగా ఇచ్చామన్నారు. స్థలం గ్రామ పంచాయతీలో గ్రామపెద్దల సమక్షంలో తీర్మానం అయిందన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తి అయింది కానీ, నేడు ప్రతిమ అనే గ్రామస్తురాలు తనదంటూ వివాదం చేయడంతో గొడవపై బీడీఎల్ పోలీస్‌స్టేషన్ లో గ్రామ పెద్దల సమక్షంలో ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు లక్ష్మయ్య, రాములు యాదవ్, స్వామి గౌడ్, జంగారెడ్డి, గోపాల్ యాదవ్, నరప్ రెడ్డి, బలవంత్ రెడ్డి, రమేష్, మల్లారెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

మండపాల్లో వి.వరప్రసాద్‌రెడ్డి దంపతుల పూజలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



మున్సిపాల్టీలోని వెంకటరెడ్డి నగర్, లక్ష్మీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్‌రెడ్డి దంపతులు ఆదివారం రాత్రి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరప్రసాద్ రెడ్డి దంపతులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ జయమ్మ-రమణయ్య, యువజన నాయకులు వెంకీ, సాయి, మధు, రన్జన్, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

డిజిటల్ సర్వే పక్కాగా నిర్వహించాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్



నవ తెలంగాణ-మెదక్ టౌన్

ప్రభుత్వం జారీ చేయనున్న డిజిటల్ కార్డు సర్వే పూర్తిస్థాయిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సర్వే తీరును కలెక్టర్ రాహుల్ రాజ్ స్వయంగా పరిశీలించి అధికారు లకు తగిన సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ కుటుంబంలో ఉన్న వ్యక్తుల పేర్లు, జండర్, పుట్టిన తేది, వయస్సు, కుటుంబంతో వున్నా సంబంధం, ఆధార్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలన్నీ పక్కాగా నమోదు చేయాలన్నారు. సర్వే చేయడానికి ప్రత్యేకంగా నియమించిన బృందాలు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 289 కుటుంబాలు లక్ష్యంగా నాలుగు బృందాలుగా విడిపోయి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత సర్వే బృందాలు తదితరులు పాల్గొన్నారు

యూనియన్ ఆటో స్టిక్కర్స్ పంపిణీ

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు



నవతెలంగాణ-కౌడిపల్లి

మండల పరిధిలోని వెంకట్రావు పేట్ చౌరస్తాలో ఆటో యూనియన్ కార్మికులకు సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం స్టిక్కర్లు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షులు కదారి నాగరాజు మాట్లా డుతూ సీఐటీయూ నిరంతరం కార్మికుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తూ వెన్నంటే ఉంటుందని గుర్తుచేశారు. సీఐటీయూలో ఆటో యూనియన్ రిజిస్ట్రేషన్ చేయించిన తర్వాత యూనియన్ ఆధ్వర్యంలో రోడ్లు పూడ్చడం అభినందనీయమన్నారు. ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమలు భవిషత్తులో చేయాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు అశోక్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

త్రిబుల్ ఆర్ భూసేకరణకు భూయాజమాన్య వివరాల సేకరణ

- ఆర్డీవో జయచంద్రా రెడ్డి



నవతెలంగాణ - తూప్రాన్

తూప్రాన్ ఆర్డీవో కార్యాలయంలో సోమవారం రోజున నర్సంపల్లి, గుండ్రెడ్డి పల్లి,దాతర్ పల్లి, వెంకటాయి పల్లి రైతులతో తూప్రాన్ ఆర్డీవో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ మాట్లాడుతూ రీజినల్ రింగ్ రోడ్డుకుగాను రెండవ విడత భూసేకరణలో భాగంగా యాజమాన్య వివరాలను పరిశీలించే నిమిత్తం సోమవారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో నర్సంపల్లి, వెంకటాయపల్లి, గుండ్రెడ్డిపల్లి, కిష్టాపూర్ గ్రామాలలోని రైతులతో సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భూమిని కోల్పోతున్న రైతులకు భూసేకరణ వివరాలు తెలియజేసి వారి యాజమాన్య పత్రాలను పరిశీలించినట్లుగా ఆర్డీవో తెలియజేశారు. రీజినల్ రింగ్ రోడ్డుకు తాము సహకరిస్తామని, కానీ బహిరంగ మార్కెట్లో నడుస్తున్న ధర చెల్లించాలని రైతులు ఆర్డీవోను కోరారు. వీలయినంత ఎక్కువ నష్టపరిహారాన్ని నిర్ణయించటానికి జిల్లా కలెక్టర్ ప్రయత్నిస్తున్నారని ఆర్డీవో జయ చంద్రారెడ్డి రైతులకు తెలిపారు.

పోచారం ప్రాజెక్టు వద్ద ..

పర్యాటకులకు వసతుల కరువు

- పోచారం ప్రాజెక్టు వద్ద పర్యాటకులకు వసతి లేక ఇబ్బందులు
- ప్రతి ఆదివారం వందల సంఖ్యలో పర్యాటకుల తాకిడి
- కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే అభివృద్ధి జరిగేనా









నవతెలంగాణ-హవేలిఘనపూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటకులకు అన్ని వసతులు కల్పిస్తామని పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్న మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. అభివృద్ధికి ఆమడ దూరంగా ఉంది హవేలి ఘనపూర్ పోచారం అభయారణ్యం. పేరు వినగానే దట్టమైన అడవి, మధ్యలో జలాశయం ఆహ్లాదకర వాతావరణం కళ్ల ముందు మెదలుతాయి. జిల్లా కేంద్రమైన మెదక్ నుంచి 15 కి.మీ దూరంలో సరిహద్దులో విస్తరించి ఉంది ఈ అభయారణ్యం. ఇక్కడ సరదాగా గడిపేందుకు వారాంతపు ప్రత్యేక సెలవు రోజుల్లో జిల్లా వాసులే కాకుండా సమీపంలోని కామారెడ్డి, నిజామాబాద్, హైదరాబాద్ నుంచి అధిక సంఖ్యలో సందర్శకులు వస్తుంటారు. అయితే కనీస సౌకర్యాలు కరువై ఈ ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రకటనలు ఆచరణలో మాత్రం అంతంతగానే ఉంది. పోచారం జలాశయం మధ్యలో ఐదెకరాలలో విస్తరించి ఉన్న ద్వీపాన్ని అభివృద్ధి చేస్తామని, రెస్టారెంట్, సాహస క్రీడలు, అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అన్నవరం వంతెన తరహాలో కేబుల్ బ్రిడ్జి, కేబుల్ కారు ఏర్పాటు దిశగా కృషి చేస్తామన్నారు. అయితే ఇంతవరకు ఒక్క అడుగు పడలేదు. వసతి లేక పర్యాటకులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇక ప్రాజెక్టుకు చేరేందుకు మట్టి దారే దిక్కు. పట్టించుకునే వారు లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది. జలాశయం, జింకల ప్రత్యుత్పత్తి కేంద్రం ఇక్కడి మరో ప్రత్యేకం వివిధ రకాల వన్యప్రాణులు, అడవి పందులు, జింకలు, సాంబార్లు నెమళ్లు, పక్షులు, జంతువులు ఇక్కడ కనిపిస్తాయి, పర్యాటకుల కోసం వన్యప్రాణుల గురించి తెలుసుకునేలా వనవిజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పోచారం ప్రాజెక్టు వద్ద పర్యాటకులకు సరైన వసతులు కల్పించాలని ఆయా జిల్లాల పర్యాటకులు కోరుతున్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదుల స్వీకరణ

- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను ఎస్పీ స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ఫిర్యాదును పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ల ఎస్ఐ, సీఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచించారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలన్నారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ సమస్యలు పరిష్కరిస్తున్నాని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

- ప్రజావాణిలో 55 దరఖాస్తులు స్వీకరణ
- జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశం హాలు లో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. తగు చర్యల నిమిత్తం సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తమ సమస్యలను నేరుగా చెప్పుకునే వేధికగా ప్రజావాణి కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్క దరఖాస్తుపై త్వరితగతిన స్పందించి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రజలకు ఈ కార్యక్రమం ద్వారా సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. మొత్తం 55 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ధరణి -15, పింఛన్లు -01, రుణమాఫీ-04, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు-06, ఇతర సమస్యలు-29 ప్రతిశాఖలో ప్రజావాణి దరఖాస్తులు తక్షణ పరిష్కారానికి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న ప్రజావాణిలో దరఖాస్తులు పరిష్కార నివేధికలతో హాజరు కావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో మూడు దరఖాస్తులు



నవతెలంగాణ - నార్సింగి

తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో 3 దరఖాస్తులు అందాయని స్థానిక తహశీల్దార్ షేక్ కరీం తెలిపారు. ఎంపిడిఓ ఆనంద్తో పాటు పలు శాఖల అధికారులు ప్రజావాణిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్ కరీం మాట్లాడుతూ ప్రజావాణికి మంచి స్పందన లభిస్తోందన్నారు. భూములకు సంబంధించి శంఖాపూర్ గ్రామం నుంచి మూడు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



నవ తెలంగాణ-మెదక్ టౌన్ : పెండింగ్లో ఉన్న వేతనాలు, మెను బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజనం కార్మికులు కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రజావాణి లో కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయ న్నారు. మెనూ బిల్లులు నాలుగైదు నెలల నుంచి బకాయిలు ఉన్నాయన్నారు. 8,9వ తరగతిలో గుడ్ల బిల్లులు, ఉదయం పూట రాగి జావా తయారు చేసిన బిల్లలు ప్రభుత్వం చెల్లించక పోవడంతో అప్పులు ఇచ్చిన వారు సైతం ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో మధ్యాహ్నం భోజన కార్మికులు అప్పులు చేసి మరి పిల్లలకు వంట చేసి పెడుతుంటే ప్రభుత్వం సమయానికి బిల్లులు, వేతనాలు చెల్లించకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. పెద్ద పండుగలు అయినా బతుకమ్మ, దసరా పండుగలు కూడా నిర్వహించుకోలేని గడ్డు పరిస్థితులు కార్మికుల కుటుంబాల్లో ఉన్నాయ న్నారు. కుటుంబ నిర్వాహణ కూడా చాలా కష్టంగా మారిందన్నారు. కావున వెంటనే ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పద్మ, యాదమ్మ బేగం, సత్యమ్మ, నాగరాజు, పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ





నవతెలంగాణ-తూప్రాన్ :

తూప్రాన్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి సోమవారం అందజేశారు. ఇంటర్నేషనల్ వైస్ షాప్ ఫెడరేషన్, 16వ వార్డు కౌన్సిలర్ కొడిప్యాక నారాయణ గుప్తాల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మున్సిపాలిలోని పారిశుధ్య కార్మికులు ప్రతిరోజు ఉదయం 4 గంటల నుంచి అన్ని వార్డులలో చెత్తా, చెదారం శుభ్రం చేస్తున్న కార్మికుల శ్రమను గుర్తించి 16వ వార్డు కౌన్సిలర్ కోడిపాక నారాయణ గుప్తా పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపల్ సిబ్బందికి దసరా పండుగ సందర్భంగా నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష, వైస్ చైర్మెన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు రవీంద్ర గుప్తా, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తూప్రాన్ బృందం, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న తీగుళ్ల నర్సింహ్మామూర్తి ప్రవచనం



నవతెలంగాణ-తూప్రాన్

పట్టణంలోని దేవి గార్డెన్లో శ్రీ దుర్గాదేవి దశమ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. తూప్రాన్ పట్టణ పురోహితులు సలాకా రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో అన్నపూర్ణా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం రాత్రి దేవి నవరాత్రులలో ప్రసిద్ధ సంస్కృత పండితులు తీగుళ్ల నర్సింహ్మామూర్తి ఇచ్చిన ప్రవచనాలు అందరిని ఆకట్టుకున్నాయి.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-మనోహరాబాద్



నడుచుకుంటూ రోడ్డు దాటుతున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి మండలంలోని దండుపల్లి చౌరస్తాలో జరిగింది. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం మనోహరాబాద్ గ్రామానికి చెందిన మేడోజు సంతోష్ (36) ఆదివారం దండుపల్లిలోని తన స్నేహితుని పుట్టినరోజు కార్యక్రమానికి హాజరయ్యాడు. అనంతరం రాత్రి 11.45 గంటల సమయంలో నడుచుకుంటూ మనోహరాబాద్కు వస్తుండగా మార్గమధ్యంలోని దండుపల్లి చౌరస్తా వద్దకు వచ్చి జాతీయ రహదారిని దాటుతున్న సమయంలో హైదరాబాద్ నుంచి తూప్రాన్ వైపు వస్తున్న గుర్తు తెలియని వాహనం డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంగా నడుపుతూ సంతోష్ను ఢీకొట్టాడు. దాంతో తీవ్ర గాయాలతో రోడ్డు పక్కన పడి సంతోష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా దేవి శరన్నవరాత్రి మహొత్సవాలు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

దుర్గామాత కృపా కటాక్షాలు గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉంటాయని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో దుర్గామాత మందిరానికి వెళ్లారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుర్గ మాత యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. ఐదవ రోజు అమ్మవారు భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందన్నారు. గ్రామస్తుల పై ఆ అమ్మవారి దయ ఎప్పుడు ఉంటుందని వారు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన అన్నదాతలు మాజీ కో ఆప్షన్ హైమద్ సద్దు, మాసాన్ పల్లి రాములు గౌడ్ లకు యూత్ కమిటీ సభ్యులు వారికి ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల రమేష్ గౌడ్, అర్మల్ల రామచంద్రం, మంద నర్సింలు, చాడా శ్రీనివాస్ రెడ్డి, మద్ది రాజి రెడ్డి యూత్ కమిటీ సభ్యులు కర్నాకర్, లక్ష్మణ్, మహేష్, రామ్, కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

రైతులను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి

- బీజేపీ నాయకులు



నవతెలంగాణ-గజ్వేల్

అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేస్తున్నారని బీజేపీ సిద్దిపేట జిల్లా నాయకులు తరుణ్ రెడ్డి, దినేష్ అన్నారు. రైతులకు నిధులు విడుదల చేసిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించినట్లు విమర్శించారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి సాయం పీఎం కిసాన్ సన్మాన్ నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. రైతులకు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేకపోతుందన్నారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదన్నారు. రైతుల ప్రయోజనాలు కేంద్ర ప్రభుత్వం మాత్రమే పట్టించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మనోహర్ యాదవ్, అరవింద్, సందీప్, మహేందర్, నరేందర్, శ్రీనివాస్ రెడ్డి, సుమతి, రాణి, నీరజ, భవాని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కుంకుమార్చన, మహా అన్నదానం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలోని మైసమ్మ దేవాలయం వద్ద మైసమ్మ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం కుంకుమార్చన, మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా అన్నప్రసాద వితరణ



నవతెలంగాణ-దుబ్బాక

దేవీ శరన్నవ రాత్రోత్స వాల్లో భాగంగా దుబ్బాక పట్టణ కేంద్రంలో హిందూ వాహిని సేవా సమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన దేవి మండపం వద్ద సోమవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కత్తి కార్తిక గౌడ్ భక్తులకు అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు, పలువురు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-తూప్రాన్

మున్సిపల్ పరిధిలో 11వ వార్డు కౌన్సిలర్ బొంది అరుణ వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ రూ.38 వేల చెక్కును రాపోలు శివయ్య కొడుకు రాపోలు రాజుకు సోమవారం అందించారు. ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని, సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోమందికి ఆర్థికంగా ఊరటనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు లంబ రాజు యాదవ్, కానుకుంట సుదర్శన్, లంబ రాజు యాదవ్, బొంది అశోక్ గౌడ్, సందుల మహేష్, బొందు ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ షార్ట్ ఫిలీం పోటీలకు ఆహ్వానిస్తున్నట్లు మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డేను పురస్కరించుకొని మెదక్ జిల్లా పరిధిలో కల ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ షార్ట్ ఫిల్మ్కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21న వారోత్సవాలు నిర్వహించబడుతాయని తెలిపారు. విద్యార్థులతో పాటు, యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఉత్సహంగ పాల్గొనాలని, పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన 3 ఫోటోలు తక్కువ నిడివి 3 నిమిషాలు గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈ నెల 20వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో అందించాలన్నారు. మరిన్ని వివరాల కోసం 8712659559 నెంబర్ ద్వారా పీఆర్ఓను సంప్రదించాలన్నారు. సమాజంలో శాంతి భద్రత పరిరక్షణ కోసం శ్రమించి తమ అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు చెక్కులను పంపిణీ చేయాలి



- ఈనెల 9న ఆర్డీఓ ఆఫీసులు ముట్టడి

నవతెలంగాణ -గజ్వేల్ : గజ్వేల్ నియోజకవర్గం లోని 9 మండలాల్లో మంగళవారం షాద్ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయాలని బీఆర్ఎస్ గజ్వేల్ ఇన్చార్జి ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాస శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అక్రమంగా చొరబడ్డారని పోలీస్ స్టేషన్లో వారిపై ఫిర్యాదు చేశారు.వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు ఇవ్వవలసింది ప్రభుత్వమని వారు చెప్పారు. కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం పంపిణీ చేయకపోతే గజ్వేల్, తూప్రాన్ ఆర్డీవోల కార్యాలయలను లబ్ధిదారులతో ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. తమకు అధికారం ఉంటే ఇప్పటికే ఇచ్చేవారమని గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ కలెక్టర్కు ఇప్పటికే సమాచారం ఇచ్చారని వెంటనే పంపిణీ చేయాలని ఆదేశించినట్లు వారు గుర్తు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ జకీర్, మండల అధ్యక్షులు బెండ మధు, పార్టీ సీనియర్ నాయకులు మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, కౌన్సిల్ సభ్యులు చందు, వరలక్ష్మి కనకయ్య, కోఆప్షన్ సభ్యులు ఉమర్, ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-సిద్ధిపేట కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధించిన అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సమీకృత జిల్లా కార్యాల యం సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యలు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికారి డీఆర్ఓ నాగరాజమ్మ జిల్లా అధికారి డీఆర్డీఏ పీడీ జయదేవ్ ఆర్య తో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుంచి 22 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.

పన్ను వసూలుకు ఫీల్డ్ మీదకు వెళ్లిన మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-సిద్దిపేట

పన్ను వసూలుకు నేరుగా అధికారులతో కలిసి ఫీల్డ్ మీదకు వెళ్ళిన మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ పట్టణంలోని పత్తి మార్కెట్ యార్డ్ - 11,46,694 (2024-25 ఏడాది పన్ను), ఇంటిగ్రేటెడ్ మార్కెట్ - 11,14,980 (2024-25 ఏడాది పన్ను), పశువుల మార్కెట్ - 11,196 (2024-25 ఏడాది పన్ను), మొత్తం రూ. 22,72,870 పన్నులను ఆర్వో శ్రీకాంత్, యూడీఆర్ఐ బాలకృష్ణ లతో కలిసి నేరుగా వెళ్లి పన్ను వసూలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ ప్రజలు సైతం ఇంటి, నీటి పన్నులను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఇంటి పన్నులు సకాలంలో చెల్లించటం వలన అపరాధ రుసుము బారిన పడకుండా ఉండవచ్చన్నారు.

మర్పడగ క్షేత్రంలో హరీశ్‌రావు ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-కొండపాక

మండలంలోని మర్పడగ విజయ దుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రాన్ని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సోమవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరుగుతున్న కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. దేవీ ఉపాసకులు చెప్పెల హరినాథ్ శర్మ ఆధ్వర్యంలో హరీశ్‌రావును వేద పండితులు స్వాగతం పలికారు. ముందుగా విజయదుర్గా దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం మల్లికార్జున స్వామి దేవాలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావును నిర్వాహకులు హరినాథ్ శర్మ శేష వస్త్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాద వరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, బీఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి, నాయకులు దేవి రవిందర్, నూనె కుమార్, రాదాకిషన్ రెడ్డి, దుర్గయ్య, ఆలయకమిటీ సభ్యులు నర్సిహ్మారెడ్డి, తిరుపతిరెడ్డి, రవీందర్ తదితరులున్నారు.

అమ్మవారి దయ అందరిపై ఉండాలి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిపై అమ్మవారి దయ ఉండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ అభిప్రాయపడ్డారు. సోమవారం దుబ్బాక మండల పరిధిలోని అచ్చుమాయిపల్లి, కమ్మర్పల్లి గ్రామాల్లో పలు యూత్ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు దేవి శరన్నవరాత్రులకు కత్తి కార్తీక గౌడ్ హజరై అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని ఒడి బియ్యం పోసి అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కరిపే రామచంద్రం, జాలపల్లి రామచంద్రం, తాజా మాజీ సర్పంచ్ స్వప్న స్వామి, లక్ష్మారెడ్డి, సరుగు చంద్రం, ప్రసాద్, నరసయ్య, భూపాల్ రెడ్డి, చందర్ రెడ్డి, రాజు, మల్లారెడ్డి, రాజు, కామోజీ అనురాధ పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న హరీశ్ రావు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ వేజ్ నాన్ వెజ్ మార్కెట్లో సూర్యవంశ ఆర్య కటిక అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాతను సోమవారం మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, నాయకులు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, వైస్ చైర్మెన్ జాకీర్, నిర్వాహకులు నర్సింగరావు, శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకుడు ఆత్మహత్యయత్నం



నవతెలంగాణ-బెజ్జంకి

మద్యం మత్తులో యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడి మృతి చెందిన సంఘటన మండల పరిది లోని దాచారం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. బొర్ర రాకేష్(20)పదవ తరగతి వరకు చదువుకుని కుటుంబ సభ్యులతో చేపలు పడుతూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం రాత్రి సమయంలో రాకేశ్ ఇంట్లోని వెంటిలేటర్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి రక్షించే ప్రయత్నం చేశారు. 108 అంబులెన్స్ సిబ్బంది పరిక్షించి యువకుడు మృతి చెందినట్టు తెలిపారన్నారు. యువకుడి తండ్రి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు.

నీటిని వృథా చేయకుండా చూడాలి



నవతెలంగాణ-నంగునూరు

త్రాగు నీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని మిషన్ భగీరథ ఈఈ సీహెచ్.గిరిధర్ సూచించారు. నంగునూరు మండల పరిషత్ కార్యాలయంలో 24 గ్రామాల గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ సమావేశం సోమవారం ముగిసింది. నాలుగు రోజుల శిక్షణలో భాగంగా మంచి నీటి సహాయకులకు పరీక్ష నిర్వహించి, వారికి సర్టిఫికెట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో చేతి పంపుల వినియోగంపై ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలు తాగు నీటిని పొదుపుగా వాడుకునేలా చూడాలని సూచించారు. సింగిల్ ఫేజ్ మోటార్లు కాలిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పరిగణనలోకి తీసుకొని అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.లక్ష్మప్ప, సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు, ఎంపీఓ సత్యనారాయణ, మిషన్ భగీరథ డిప్యూటీ ఈఈ సుమలత, ఎఈ నర్సింగరావు, శిక్షకుడు పి.ప్రృ జన్ పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ హెచ్‌ఓడీని కలిసిన విద్యార్థి



నవతెలంగాణ-చేర్యాల: ఉస్మానియా యూనివర్సిటీ ఏకనామిక్స్ డిపార్ట్ మెంట్ హెచ్‌ఓడీ గా నియమితులైన ప్రొపెసర్ సుధాకర్ రెడ్డిని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జింకల పర్వతాలు యాదవ్ సోమవారం యూనివర్సిటీ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

మహిళ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని అయా గ్రామాల పంచాయతీ మహిళ పారిశుద్ధ్య కార్మికులకు సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పెద్దోళ్ల శ్రీనివాస్ యాదవ్ చీరలు పంపిణీ చేశారు. దసర పండుగ సందర్భంగా మహిళ పారిశుద్ధ్య కార్మికులకు చీరలందజేసినట్టు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, ఏఐఏవైఎస్ మండలాధ్యక్షుడు దీటీ బాలనర్స్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉన్న రైతుకు పరామర్శ



నవతెలంగాణ-మిరుదొడ్డి

అనారోగ్యంతో బాధపడుతున్న రైతును, ఆయన కుటుంబాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య పరమర్శించారు. మీరుదొడ్డి మండలం అందే గ్రామానికి చెందిన బ్యాగరి సత్తయ్య అనారోగ్యంతో బాధపడుతూ పంజాగుట్ట లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని వెంకటయ్య తెలుసుకుని వారిని పరామర్శించారు. అనంతరం ఆసుపత్రి వైద్యులను మెరుగైన వైద్యం చికిత్స అందించాలని కోరారు. సత్తయ్యకు అధైర్య పడవద్దని మనోధైర్యాన్ని ఇచ్చారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని చేశారు. వెంకటయ్యతో పాటు కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, ఆసుపత్రి ఆర్ ఎం రాజేశ్వర్‌లు ఉన్నారు.

కళ తప్పిన జంక్షన్లు.. పనిచేయని ఫౌంటేన్లు





నవతెలంగాణ -దుబ్బాక

ప్రజలను కనులవిందు చేస్తూ ఆహ్లాదాన్ని కలిగించేలా పట్టణంలోని ప్రధాన చౌరస్తాల్లో ఏర్పాటుచేసిన జంక్షన్లు కళ తప్పి అంద విహీనంగా కనబడుతున్నాయి. గతంలో ఈ జంక్షన్ల వద్ద పట్టణవాసులు తమ కుటుంబ సభ్యులతో వచ్చి ఫోటోలు తీసుకుంటూ మురిసిపోయేవారు. వాటర్ ఫౌంటెన్ల లైట్ల కాంతుల్లో ఎంతోమంది పోటీపడి మరీ తమ మొబైల్ ఫోన్లలో సెల్ఫీలు దిగేవారు. నేడు అలాంటి ఆహ్లాదకర పరిస్థితులు కనబడడం లేదు. గత కొద్ది నెలలుగా జంక్షన్‌లలో గార్డెనింగ్ నిర్వహణ లేకపోవడంతో గడ్డి, పిచ్చిమొక్కలు పెరిగాయి. సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ కేంద్రంలో నిర్మించిన ఈ 2 జంక్షన్లు ప్రజాదరణకు నోచుకోవడం లేదు. 2021లో (టీయూఎఫ్ఐడీసీ నిధులు) రూ.50 లక్షలతో తెలంగాణ



తల్లి విగ్రహ చౌరస్తా, శివాజీ విగ్రహ చౌరస్తాల్లో రెండు జంక్షన్లు, మున్సిపల్ పరిధిలోని చేర్వాపూర్ వార్డు శివారులో శివశక్తి రైస్ మిల్ దగ్గర ఒక స్వాగత తోరణం (వెల్కం ఆర్చ్) నిర్మించడం జరిగింది. తెలంగాణ తల్లి జంక్షన్‌లో 2 వాటర్ ఫౌంటెన్‌లు, శివాజీ జంక్షన్‌లో ఒక వాటర్ ఫౌంటెన్, గార్డెనింగ్ తోపాటు వైల్డ్ యనిమల్స్ బొమ్మల ఏర్పాటు చేశారు. తెలంగాణ తల్లి జంక్షన్‌లో జింక, పాలపిట్ట విగ్రహాలు పాక్షిక ంగా ధ్వంసం అయ్యాయి. జంక్షన్ చుట్టూ ఏర్పాటు చేసిన స్టీల్ రైలింగ్ చువ్వలు విరిగిపోయాయి. వాటర్ ఫౌంటెన్‌లు పనిచేయడం లేదు. నిర్వహణ లోపం వల్ల వాటర్ ఫౌంటెన్లలో నాచు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పాలక వర్గం, అధికారులు దృష్టి సారించి ఈ జంక్షన్ లను అందంగా తీర్చిదిద్దాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు.

వ్యర్థ పదార్థాలకు నిలయంగా మారిన గార్డెన్ రోడ్డు

- రెండు వార్డుల్లో ఉన్న ప్రధాన రోడ్డు
- పట్టించుకోని అధికారులు, మున్సిపల్ సిబ్బంది



నవతెలంగాణ-గజ్వేల్

వ్యర్థ పదార్థాలకు చెత్తాచెదారానికి నిలయంగా పీఎస్ఆర్, వైష్ణవి గార్డెన్ రోడ్డు మారింది. ఈ రోడ్డు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు ప్రధాన రోడ్డుగా ఉన్నది. ఈ రోడ్డు మార్గంగా 17, 16 వార్డుల పరిధిలో ఉంది. ఈ రోడ్డులో ఎక్కడెక్కడ నుంచి వ్యర్థ పదార్థాలను తీసుకువచ్చి ఈ రోడ్డుపై వేసి వెళుతున్నారు. చనిపోయిన వారి బట్టలు, పరుపులు, పడేస్తున్నారు. నిత్యం ఈ రోడ్డు గుండాఉదయం 4:30కే మహిళలు, పురుషులు వందల మంది వాకింగ్ వెళ్తున్నారు. చెత్తాచెదారం రోడ్డుపై వేయడం వల్ల వాహనదారుల, పాదాచారుల రాకపోకలకు ఇబ్బందులుగా



మారింది. రోడ్డుకు వెంబడి చెత్తా చెదారం గడ్డి పెరిగి విషపురుగులు తిరుగుతున్నాయి. మున్సిపల్ లో జేసీబీ, ట్రాక్టర్ బ్రేడ్లు ఉన్న వాహనాలు ఉన్నప్పటికీ రోడ్లు శుభ్రం చేయడం లేదు. మున్సిపల్ సిబ్బంది అధికారులు పరిశీలించి వెళ్తున్న చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. వ్యర్థ పదార్థాలు వెయ్యకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఇలా చేస్తే బాగుంటుంది.

ఈ రోడ్డు మార్గంగా వ్యర్థ పదార్థాలను రోడ్డుపై వేయకుండా పలుచోట్ల సిమెంట్ చెత్త కుండీలను ఏర్పాటు చేయాలి. అంతేకాకుండా ఈ రోడ్డు మార్గంగా చాలా చోట్ల వీధిలైట్లు లేవు. అదేవిధంగా పలుచోట్ల సీసీ కెమెరాలు బిగించినట్లయితే వ్యర్థ పదార్థాలు వేస్తున్న వ్యక్తులను గుర్తించి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఆ రోడ్డు మార్గం ఉన్న గడ్డి , వ్యర్థ పదార్థాలను తొలగిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

ఉద్యమంలా బహుజన బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-మర్కుక్

బహుజన బతుకమ్మ ఒక మహా ఉద్యమంలా సాగుతూ ప్రతియేటా ఒక నినాదాన్ని మోసుకుపోతుందని నవ చైతన్య సేవా సమితి అధ్యక్షులు ఎం. ప్రకాష్ రావు, టీపీటీఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఏ. రామచంద్రం తెలిపారు. మండల పరిదిలోని చేబర్తి గ్రామంలోని మహాత్మ జ్యోతి రావు- సావిత్రి బాయిపూలే విగ్రహాల ముందు గ్రామ యువజన సంఘాలు, మహిళలతో కలసి బహుజన బతుకమ్మ గోడపత్రికను సోమవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ నెల 9న గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో బహుజన బతుకమ్మ సంబురాలకు ప్రజా గాయకురాల విమలక్క హజరు కానున్నట్లు తెలిపారు. బహుజన బతుకమ్మ కేవలం ఉత్సవమే కాదని ఇది ఒక బహుజన ఉద్యమంగా అభివర్ణించారు. అసమానతల ఈ సమాజంలో కుల పిచ్చితో జరుగుతున్న పరువుహత్యలను రూపుమాపే దిశగా కుల నిర్మూలన నినాదంతో ఈ ఏడాది బహుజన బతుకమ్మ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గత 15 ఏళ్ల నుంచి భూస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా , పీడత కులాల పక్షాన విమలక్క బహుజన బతుకమ్మగా ప్రజల మధ్యకు వచ్చి పర్యావరణం, మత్తుపదార్థాలు, స్త్రీల హక్కులు మొదలైన విషయాల పట్ల ప్రజలను చైతన్యం చేయడం జరుగుతుందన్నారు. దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను నిరసిస్తూ, స్త్రీలు గౌరవంగా జీవించే హక్కును చాటి చెపుతూ విమలక్క బహుజన బతుకమ్మ నిర్మాణ కమిటీ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బహుజన బతుకమ్మ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సంబురాలకు గజ్వేల్ నియోజకవర్గంలోని ఆడబిడ్డలు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఎం. సత్తయ్య, కే. రాజయ్య ఎల్లం, జర్నలిస్టులు జాలని యాదగిరి, కృష్ణ, మహిళలు, గ్రామస్థులు, తదితరులున్నారు.

పుల్లూరు వాసికి ఆరు ప్రభుత్వ ఉద్యోగాలు



నవతెలంగాణ-సిద్దిపటరూరల్

చదువుకు, ప్రతిభకు పేదరికం, సమస్యలు అడ్డురావని నిరూపిస్తూ ఒక విద్యార్థి ఏకంగా 6 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి శభాష్ అనిపించుకున్నాడు.. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామానికి చెందిన విద్యార్థి నర్రా రాజ్ కుమార్ పట్టువదలకుండా పోటీ పరీక్షలు రాసి 6 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు.. 2019 లో మొట్టమొదట ప్రభుత్వ పంచాయతీ కార్యదర్శిగా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే మరింత ఉన్నత ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో చదివి మిషన్ భగీరథ పథకం అమలులో కీలకంగా వ్యవహరించే ఏఈఈ అసిస్టెంట్ ఎగ్జ్యూటీవ్ ఇంజనీర్ ఉద్యోగాన్ని సాధించి హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా నియామక పత్రం అందుకున్నాడు. హుస్నాబాద్ సబ్ డివిజన్‌లో తన ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించనున్నాడు. సిద్దిపేట మండలం పుల్లూరు గ్రామం లో చిరు ఉద్యోగి నర్రా రాజయ్య లక్ష్మీ దంపతులకు పేద కుటుంబంలో జన్మించిన రాజ్ కుమార్ చిన్న తనం నుండే చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చేవాడు.. ప్రాథమిక విద్య పుల్లూరు లోని నలంద విద్యాలయంలో పూర్తి చేసిన రాజ్ కుమార్ ఎనమిది తరగతి నుంచి పదవ వరకు సిద్దిపేట గాయత్రి విద్యాలయంలో చదివాడు. మార్కుల ఆధారంగా హైదరాబాద్ నారాయణ జూనియర్ కళాశాలలో ఉచితంగా సీటు లభించింది. ఇంటర్ పూర్తయిన తరువాత ఎంసెట్‌లో మంచి మార్కులు సాధించి బీటెక్ టీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జాయిన్ అయ్యాడు. అప్పటి నుంచి ప్రభుత్వ ఉద్యోగాల వేటలో పడ్డ రాజ్ కుమార్ అనునిత్యం పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతూ అందుకు సిద్ధం అయ్యాడు. 2019లో పంచాయతీ కార్యదర్శి ఉద్యోగం సాధించాడు.ఆ ఉద్యోగం చేస్తూనే వీఆర్‌ఓ పరీక్ష రాసి వీఆర్వో ఉద్యోగ బాధ్యతలు చేపట్టాడు. 2021 లో గ్రూప్ 4 పరీక్ష రాసి రెవిన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా మెదక్ జిల్లాలో ఉద్యోగం సాధించాడు. ఆ ఉద్యోగం చేస్తూనే మున్సిపల్ శాఖలో టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్‌గా ఉద్యోగం సాధించాడు.. ఆ ఉద్యోగం చేస్తూనే 2022 లో అప్పటి ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం కోసం అసిస్టెంట్ ఎజీగ్యూటీవ్ ఇంజినీర్ జాబ్ లకోసం వేసిన నోటిఫికేషన్ ద్వారా అప్లై చేసి గొప్పగా ప్రిపేర్ అయి పరీక్ష రాసాడు.. 2023 జనవరి నెలలో ఫలితాలు వెలువడ్డాయి..అందులో ఉత్తీర్ణత సాధించి ఏఈఈ ఉద్యోగం సాధించాడు. ఇది రాజ్ కుమార్ వరుసగా సాధించిన ఆరవ ఉద్యోగం.. తల్లి దండ్రుల ప్రేరణ... చదువు చెప్పిన ఉపాధ్యాయుల ప్రోత్సహంతో తాను ఈ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించానని, భవిష్యత్ లో ఐఏఎస్ సాధించాల్లన్నదే తన లక్ష్యం అని అందుకోసం కృషి చేస్తానని రాజ్ కుమార్ ఈ సందర్భంగా పత్రికలకు తెలిపారు... పట్టుదలతో ఆరు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన నర్రా రాజ్ కుమార్‌ను పలువురు అభినందించారు..

విద్యుత్ తీగల తాకుతున్న చెట్లు తొలగింపు



నవతెలంగాణ-సిద్దిపేట

విద్యుత్ తీగలకు తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించినట్లు 5వ వార్డ్ కౌన్సిలర్ అన్నగోని వినోద్ గౌడ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. వార్డ్‌లో బాగా పెరిగి కరెంటు తీగలకు తాకుతున్న చెట్ల కొమ్మలను ట్రిమ్మింగ్ చేయించడం జరిగిందనీ తెలిపారు. రోడ్డుకి ఇరువైపులా రోడ్డు మీదకు వచ్చిన చెట్ల కొమ్మల వలన ప్రజలకు ఇబ్బంది కాకుండా వాటిని కూడా ట్రిమ్మింగ్ చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఎలక్ట్రిసిటీ సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలి



నవతెలంగాణ-కొండపాక

నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలని జిల్లా కార్యవర్గ సభ్యులు కాముని గోపాలస్వామి అన్నారు. మండల పరిధిలోని దుద్దెడ గ్రామ శాఖల మహాసభ యం.కిష్టయ్య అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ మాసభలో ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ళబండి శశిధర్ మాట్లాడుతూ.. పెట్రోల్ డీజిల్ రిటైల్ ధరలను నిత్యవసర సరుకుల ధరలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రజలు పెరిగిన ధరలతో అనేక ఇబ్బందులు పడుతున్నా పాలన గాలికి వదిలేసి విదేశీ పర్యటనలు విద్వేష ప్రసంగాలతో ప్రజలను రెచ్చగొట్టి పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు తగ్గినప్పటికీ మన దేశంలో మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గియ్యకుండా ఆయిల్ కంపెనీలకు కోట్లాది రూపాయలు లాభాలు చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వ వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కార్మిక, కర్షకులను గాలికి వదిలేసి రైతాంగాని గిట్టు బాటు ధరలేదు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వటం లేదన్నారు. 4 లేబరు కోడ్‌లు తెచ్చి కార్మికుల హక్కులను కాలరాసి రోడ్డున వేస్తున్నారని వెంటనే లేబరు కోడ్‌లను రద్దు చేయాలన్నారు. నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరిగి ఆకాశం అంటుతున్న వాటి ఊసే ఎత్తకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, దీనితో పేద మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పేదలపై భారాలు మోపుతూ కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని అన్నారు. జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య మాట్లడుతూ.. దుద్దెడ గ్రామంలో సీసీ రోడ్లు సరిగ్గ లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దుద్దెడ నుంచి అంకిరెడ్డిపల్లి, బందారం వెళ్లే రోడ్డుకు వెంటనే బ్రిడ్జీ నిర్మాణం పనులు చేపట్టాలని, ప్రభుత్వ స్థలాల్లో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల ఇచ్చి, డబుల్ బెడ్ రూమ్ లు కట్టించాలని, ప్రభుత్వ భూముల స్వాధీనం చేసుకొని పేదలకు ఇవ్వాలని, పెరమండ్ల నగర్ కాశవాడలో మురికి కాలువ నిర్మాణం చేపట్టాలని అందరికీ డబల్ బెడ్ రూములు కట్టించాలని మహాసభ డిమాండ్ చేసింది. లేనియెడల పార్టీ గుడిసెలు వేసి పేదలకు పంచుతామని అన్నారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శులుగా జగపతి నాగరాజు, పి.శ్రీనివాసు ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీల సభ్యులు ముదోజుకనకాచారి, కోమురవెల్లి కనకయ్య, బి.కొమురయ్య, నర్ర ప్రతాపరెడ్డి, కిష్టయ్య, యం.డి.బాబా, అంజనేయులు, లచ్చవ్వ, బాలకిషన్,పేర్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఆదర్శంగా నిలుస్తున్న అడ్డగట్ల శేఖర్, అంజి అన్నదమ్ములు
- 18 వ వార్డును ఆదర్శంగా నిలపడానికి అన్నదమ్ముల కృషి





నవతెలంగాణ-సిద్దిపేట

వార్డులో ఉన్న ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యంగా పనిచేస్తున్నారు అన్నదమ్ములు. 18వ వార్డు కౌన్సిలర్‌గా, నాయకులుగా ప్రజల సమస్యల పరిష్కరిస్తూ, పట్టణంలో వార్డును ఆదర్శంగా నిలపడానికి కృషి చేస్తున్నారు. అడ్డగట్ల శేఖర్, అంజిలు. శేఖర్ గతంలోనే హనుమాన్ నగర్ గ్రామపంచాయతీలో వార్డు మెంబర్‌గా ప్రజలకు సేవలు అందించారు. మున్సిపాలిటీలో హనుమాన్ నగర్ విలీనమై న తర్వాత, కౌన్సిలర్‌గా అప్పటి అధికార బీఆర్ఎస్ నుంచివారి ఇంటి మహిళ పోటీ చేసి ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందారు. గత 30 ఏళ్లగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అన్నదమ్ములు కృషి చేస్తూ ఆదర్శ అన్నదమ్ములుగా నీలుస్తున్నారు.

సమస్య పరిష్కారానికి మంత్రి వరకు పోవడానికి సిద్ధం

18 వార్డులో ఏ చిన్న సమస్య ఉన్న, వార్డు ప్రజలు ఎవరు ఫోన్ చేసినా స్పందిస్తూ.. సమస్యల పరిష్కారం కోసం మాజీ మంత్రి హరీశ్‌రావు, ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ వద్దకు కూడా వెళ్లి వార్డు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు అందించారు. కరోనా కాలంలో గల్లీలో స్ప్రే చేయించడం, మంచినీటి సరఫరా కోసం కొత్త గల్లీలకు కొత్త పైపులైన్ వేయించడం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టడం, చెడిపోయిన బోర్ మోటార్లను దగ్గరుండి చేయించి ప్రజలకు నీరు అందించడానికి కృషి చేస్తున్నారు. వార్డులో గత నాలుగు ఏళ్ల క్రితం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం పైపు లైన్ వేశారు. కానీ సీసీ రోడ్లు మున్సిపల్ అధికారులు నిర్మించకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, గత నలుగురు మున్సిపల్ కమిషనర్లతో పాటు, మారిన ముగ్గురు జిల్లా కలెక్టర్లకు, మాజీ మంత్రి హరీశ్‌రావుకు, ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రాలు అందించారు. వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న అన్నదమ్ములను, వార్డు ప్రజలు అదేవిధంగా గౌరవిస్తూ, అక్కున చేర్చుకుంటున్నారు.

ఆర్పీలతో వెట్టి చాకిరి చేయిస్తున్న ప్రభుత్వం

- జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు అమలు చేయాలి
- నూతన జిల్లా కమిటీ ఎన్నిక
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాములు గోపాలస్వామి



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

మున్సిపల్ పట్టణాల్లో మెప్మా పరిధిలో పనిచేస్తున్న ఆర్పీలకు కేవలం రూ.6వేలు గౌరవేతనమిస్తూ వేట్టి చాకిరి చేయిస్తున్నారని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు అమలు చేసి రూ.19500 ఇవ్వాలని, భీమా సౌకర్యం కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సర్వేలు సంక్షేమ పథకాలు, ఎన్నికల కోసం అనేక రకాలుగా ప్రభుత్వ పనులకు ఉపయోగించుకుంటున్నారని అన్నారు. డ్వాక్రా మహిళలకు గ్రూపులు ఏర్పాటు చేయడం అనేక విధములైన రుణాలు మంజూరు ఇప్పించడం మరలా ప్రతినెల రుణాలు కట్టే విధంగా గ్రూప్ సభ్యులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. నిత్యం ఆన్లైన్‌లో విధులు నిర్వహిస్తూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రారంభించినప్పుడు సభలు సమావేశాలకు డ్వాక్రా మహిళలను సమీకరించి విజయవంతం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం నూతన జిల్లా కమిటీ ఎన్నుకోన్నారు. యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా కాముని గోపాలస్వామి, అధ్యక్షురాలుగా .కవితరాణి (దుబ్బాక), ప్రధాన కార్యదర్శిగా పి.సుభద్ర(గజ్వేల్), కోశాధికారిగా పద్మ (హుస్నాబాద్), ఉపాధ్యక్షురాలుగా లత (చేర్యాల), సహాయ కార్యదర్శిగా ఎన్.పద్మ (గజ్వేల్) కమిటీ సభ్యులుగా శ్యామల, మమతా, శ్రీలత, పద్మ అను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ సమావేశంలో ఆర్పీలు పాల్గొన్నారు.

బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన చైర్మెన్, కమిషనర్



నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు, ఆరేపల్లి చెరువు వద్ద జరిగే బతుకమ్మ ఏర్పాట్లను సోమవారం మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత వెంకన్న, కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ పరిశీలించారు. బతుకమ్మ కోసం అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. లైటింగ్, బతుకమ్మ ఆడే ప్రదేశంలో క్లీనింగ్ చేయించాలని, బతుకమ్మ పండుగకి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ , వైస్ చైర్మెన్ అనిత , వార్డు కౌన్సిలర్స్ పున్న లావణ్య సది, మ్యదరబోయిన వేణు , మ్యదరబోయిన శ్రీనివాస్, మున్సిపల్ ఏఈ పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ -గజ్వేల్

బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. సోమవారం పాండవుల చెరువు పైన బతుకమ్మ సంబరాలకు సంబంధించిన ఏర్పాటులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 10న జరగనున్న బతుకమ్మ సంబరాలకు పాండవుల చెరువు ముస్తాబ్ చేస్తున్నట్లు చెప్పారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉంటుందన్నారు. బతుకమ్మ నిమజ్జనం నేపథ్యంలో స్ట్రీట్ లైట్లను బిగిస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా పాండవుల చెరువుపై రోడ్డు మరమ్మతులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. చెరువు పై ఉన్న బుష్ కటింగ్ జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం డంపింగ్ యార్డులో డీఆర్‌సీసీ సెంటర్లో తొలి చెత్తను వేరు చేసే విధానమును ఆయన పరిశీలించారు. కంపోస్ట్ షెడ్లను పరిశీలించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.

లబ్ధిదారులకు గ్యాస్ ధృవపత్రాలు పంపిణీ



నవతెలంగాణ-మునిపల్లి

మహాలక్ష్మి పథకంలో భాగంగా మండల పరిధిలోని మేళా సంఘంలో గ్యాస్ లబ్దిదారులకు సబ్సిడీ ధృవపత్రాలను మాజీ ఎంపీపీ రామ్‌రెడ్డి.. కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం అంద చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామానికి సంబం ధించి144 మంది లబ్దిదారులకు సబ్సిడీ పత్రాలు వచ్చాయని వాటిని లబ్దిదారులకు అందచేశామన్నారు. సబ్సిడీ పత్రాలు రానివారు ఆందోళన చెందొద్దని.. సబ్సిడీ కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వాణి, గ్రామాధ్యక్షుడు పడమటి సంఘన్న గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో కొండెంగ మృత్యువాత



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యుత్ తీగలకు తగిలి కరెంట్ షాక్‌తో కొండెంగ మృత్యువాత పడింది. కాగా స్థానికులు పంచాయతీ సిబ్బందితో గ్రామ వీధుల గుండా ఊరేగింపుతో సాంప్రదాయ పద్ధతిలో కొండెంగకు గ్రామ సమీపంలో అంత్యక్రియలు చేశారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి



నవతెలంగాణ-పుల్కల్

బైక్ అదుపు తప్పి కిందపడడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈఘటన పుల్కల్ మండలంలో ఆదివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇసోజీపేట గ్రామానికి చెందిన బేగరి ప్రమోద్(32) గొంగులూరు గ్రామానికి బైక్‌పై వెళ్ళాడు. తిరిగి సొంత గ్రామమైన ఇసోజీపేటకు వస్తుండగా మార్గ మధ్యలో బైకు అదుపుతప్పి కింద పడడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 ద్వారా సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా అతడు అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. కాగా మృతునికి కొన్ని నెలల కిందటే వివాహం జరగడంతో.. అతని భార్య, కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్ తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రానికి అనుబంధ గ్రామం ఎల్లంపల్లిలో శౌర్య యువజన సంఘం నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్టు గౌరవాధ్యక్షుడు సంగెం సంపత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శిగా సంగెం రూపేశ్, రొడ్డ లక్ష్మన్, ఎడ్ల చంద్రశేఖర్, సంగెం సంపత్, మాసం ఎల్లయ్య, మంద అశోక్, కోశాధికారిగా బోనగిరి రూపేశ్ ఎన్నుకున్నట్టు సభ్యులు తెలిపారు.

కారు ఢీ, అక్కడికక్కడే వ్యక్తి మృతి

నవతెలంగాణ - చిన్నకోడూరు

అర్ధరాత్రి గుర్తు తెలియని కారు ఢీ కొన్న ఘటనలో ఒక వ్యక్తి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మ ృతి చెందిన ఘటన చిన్నకోడూరు మండల పరిధిలోని మైలారం గ్రామ శివారులో రాజీవ్ రహదారిపై ఆదివారం చోటు చేసుకుంది. చిన్నకోడూరు ఎస్ఐ బాలక ృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామానికి చెందిన కిరణ్ ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. తన భార్య శైలజ సొంత గ్రామమైన కోహెడ మండలం వర్కోలు గ్రామంలో నివాసం ఉంటున్నారు. ఆదివారం అర్ధరాత్రి మల్లారం పెట్రోల్ బంకు వద్ద రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తున్న గుర్తు తెలియని కారు ఢీ కొట్టి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మ ృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మ ృతదేహాన్ని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ప్రభుత్వం ప్రకటనలకు మాత్రమే పరిమితమైంది



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

విద్యా వ్యవస్థను గాడిలో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ఆచరనాల్లో మాత్రం కనిపించడం లేదని గజ్వేల్ బీఆర్ఎస్వీ గజ్వేల్ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి నవాజ్ అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు కావస్తున్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల ఉసే ఎత్తడం లేదన్నారు. యజమానులు విద్యార్థుల టీసీ, మెమోలు, ఇవ్వడం లేదని, దీంతో విద్యార్థులు పీజులు చెల్లించలేక ఉన్నత విద్యకు దూరం అవుతున్నారని మండిపడ్డారు. ఈలాంటి పరిస్థితి ల్లో వ్యవస్థ పై కనీసం సమీక్ష చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో ఒక కబురు చెప్పి విద్యా వ్యవస్థను గాలికి వదిలేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల పట్ల సమీక్ష చేసి ఫీజు రీయంబర్స్మెంట్ డబ్బులు వెంటనే విడుదల చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం తరపున రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు, చేస్తామని డిమాండ్ చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక మండలం ఆకారం గ్రామానికి చెందిన భీమరి ప్రతమేష్ సాయి అనారోగ్యానికి గురవ్వగా వైద్య చికిత్సకు ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం మంజూరీ చేసిన రూ.లక్ష ఎల్‌ఓసీని సోమవారం దుబ్బాక సీఎస్ఆర్ క్యాంపు కార్యాలయంలో చెరుకు విజయ్ రెడ్డి (అమర్), దుబ్బాక అసెంబ్లీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పార్టీ ఉషయ్యగారి రాజిరెడ్డి, దుబ్బాక మండల ఫిషర్ మెన్ అధ్యక్షుడు గరిగే అనిల్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలకు ప్రజాప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. ఎల్‌ఓసీ చెక్కు మంజూరుకు క ృషి చేసిన ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జీ మంత్రి కొండా సురేఖ, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొలిపాక నరేష్, బూత్ అధ్యక్షులు, శనిగరం ప్రశాంత్(సోషల్ మీడియా కోఆర్డినేటర్), రెడ్డ బోయిన కరుణాకర్, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి, యువతకు క్రీడలు అవసరం



నవతెలంగాణ-చేర్యాల

విద్యార్థి, యువతకు క్రీడలు చాలా అవసరమని చేర్యాల సీఐ ఎల్.శ్రీను అన్నారు. కొమ్మూరి యువసేన ఆధ్వర్యంలో సోమ వారం మండల పరిధిలోని కడవేర్గు గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడలను సీఐ శ్రీను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువత చెడు అలవాట్లకు వెళ్లకుండా చదువు, క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొమ్మూరి యువసేన ఆర్గనైజర్స్ ఆరుట్ల వినీత్, తాడెం రమేష్, దొంగల లింగారెడ్డి, నీరటి విజయ్, గదరాజు నరేష్, ఎస్డి. నౌషాద్, గదరాజు సురేందర్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామనికి చెందిన శర్ధని మల్లేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మర్కుక్ మాజీ ఎంపీపీ తాండ పాండు గౌడ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం సోమవారం అందజేశారు. పరామర్శించిన వారిలో కర్రోల్ల నర్సింలు, మేకల శ్రీనివాస్, శర్ధని స్వామి, కర్రోల్ల బాలకృష్ణ, శర్ధని పోచయ్య, కొండనోల్ల నరేష్, చిగురుపల్లి చంద్రయ్య ఉన్నారు.

నేరస్థుడి నుంచి బంగారు, వెండి ఆభరణాల స్వాధీనం



నవతెలంగాణ-ములుగు

ఇటీవల ముగులు మండల పరిధిలోని వాగునుతి , ఆర్అండ్ఆర్ కాలనీ బైలా ంపూర్ గ్రామంలో జరిగిన దొంగతనాలు చేసిన నేరస్థున్ని పట్టుకుని బంగారు, వెండి స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపినట్లు ములుగు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఉద యం ఆరు గంటల సమయంలో వంటిమామిడి చౌరస్తా వద్ద వెహికల్ చెకింగ్ చేస్తున్న సమయంలో అనుమానాస్పదంగా ఒక వ్యక్తి కనిపించగా అతనిని విచా రించి అతని వివరాలు తెలుసుకోగా తన పేరు కనకయ్య ,గ్రామం ఆర్ఎన్ఆర్ మామిడాల అని తెలియజేశారు. మరిన్ని విషయాల పై అరాతీయగా వాగునుతి, బైలంపూర్ గ్రామాల్లో చేసిన దొంగతనాలను చేశానని, ఒప్పుకోగా, నేరస్థున్ని గౌరారం సీఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నేరస్తుడి నుంచి బంగారం, వెండిని స్వాధీనం చేసుకునీ జ్యూడీషియల్ రిమాండ్కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రతిపక్షాలు దిగజారుడు మాటలు మానుకోవాలి



నవతెలంగాణ-మర్కుక్

కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతిక్ష పార్టీ నాయకులు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని వాటిని మానికో వాలని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి విమర్శించారు. ఆయన విలేకరులతో సోమవారం మాట్లా డుతూ..25 రోజుల్లో రూ.18 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దక్కించుకున్నారు. ప్రతిపక్షాలు చౌకబారు విమర్శకులు మానుకోని ప్రభుత్వానికి సహకరించాలన్నారు. రైతుల పక్షపాతి, రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు.

ఇజ్రాయిల్ పాలస్తీనా గాజాపై చేస్తున్న మారణకాండను ఆపాలి

- మారణకాండను ఆపేందుకు భారత ప్రభుత్వం చొరవ చూపాలి
- ప్రజా సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా పోరాటాలే మార్గం
- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

పాలస్తీనా గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న మారణకాండను వెంటనే ఆపాలని, మారణకాండను తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో సోమవారం ఆ గ్రామ శాఖ సీపీఐ(ఎం) మహాసభ ఎండీ. ఎజాస్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన మల్లారెడ్డి మాట్లాడుతూ.. ఈ దాడులను ఆపాలని ఇజ్రాయిల్ పై భారత ప్రభుత్వం ఒత్తిడి తేవాలని కోరారు. సామ్రాజ్యవాద అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ పూరిత యుద్ధ దాడులతో పాలస్తీనా అతలాకుతలం అయిందన్నారు. ఉద్దేశ్యపూర్వకంగానే పాఠశాలలు, ఆసుపత్రులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ దాడులకు పాల్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అత్యంత క్రూరమైన యుద్ధం వల్ల దాదాపు 41 వేల మంది పాలస్తీయన్లు మ ృతి చెందారని, వీరిలో ఎక్కువ మంది మహిళలు, పిల్లలే సమిధి అయ్యారని పేర్కొన్నారు. భవనాలు, పాఠశాలల కింద మరో 10వేల మంది సమాధి అయ్యారన్నారు. హత్యలు, అత్యాచారాలు, దాడులు, కిడ్నాప్ ల వంటి అత్యంత హింసాత్మక చర్యలకు పాల్పడ్డారని తెలిపారు. దాడులు ఆపాలని అంతరా ్జతీయ న్యాయస్థానం కోరినప్పటికీ ఇజ్రాయిల్ పెడ చెవిన పెట్టిందన్నారు. ఈ దుశ్చర్యకు వ్యతిరేకంగా పాలస్తీనాకు సంఘీభావం ప్రకటిం చాలని ప్రజలు, ప్రజాతంత్ర వాదులకు పిలుపు నిచ్చారు.

సీపీఐ(ఎం) ఎర్రజెండా వెలుగులోనే ప్రజా సమస్యలు పరిష్కారం

సీపీఐ(ఎం)ఎర్రజెండా వెలుగులోనే సమస్యలు పరిష్కరించబడుతాయని, గ్రామంలో నెలకొని ఉన్న ప్రజా సమస్యల పట్ల నిరంతరం పార్టీ సభ్యులు సమస్యలతో కూడిన ప్రజలను ఐక్యం చేస్తూ పోరాడి సమస్యలను సాధించుకోవాలని మల్లారెడ్డి పిలుపు నిచ్చారు. పార్టీ సిద్ధాంతాలు నచ్చక స్వార్ధ బుద్ధితో కొందరు దూరమైనప్పటికీ కొత్త కార్యకర్తలను పార్టీలో చేర్చుకుంటూ ముస్త్యాల గ్రామ ప్రజల సమస్యల పట్ల నిరంతరం పోరాడాలని, సమస్యలపై పోరాటంలో మండల, జిల్లా పార్టీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఇక్కడి రైతుల పంటలకు కోతుల వల్ల నష్టం వాటిల్లుతుందని, కోతుల సమస్యపై ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామంలో ఏళ్ల తరబడి పశు వుల ఆసుపత్రిలో డాక్టర్ లేక మూతబడి ఉంటుందని వెంటనే డాక్టర్‌ను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్ ,ఎండి కరీం, రేపాక కుమార్,పట్టణ కమిటీ సభ్యులు ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, పండుగ యాదగిరి, గుండ్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎండి. ఎజాస్ ,గుండ్ర రవీందర్‌లను రెండు శాఖలకు శాఖ కార్యదర్శులుగా, గ్రామ సోషల్ మీడియా ఇంచార్జి గా కొంగరి చంద్రమౌజుందార్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ప్రకృతికే అందం మన బతుకమ్మ అందుకే సంబురం

-జిల్లా కలెక్టర్ మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపట కలెక్టరేట్

ప్రకృతికే అందం మన బతుకమ్మ అందుకే సంబురమని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా అధికార యంత్రాంగం బతుకమ్మ పండుగ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి గౌరీమాత పూజ నిర్వహించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల మహిళా ఉద్యోగులు స్వయంగా బతుకమ్మలను పేర్చి ఆయా శాఖల నుంచి ఉద్యోగుల అందరితో కలిసి బతుకమ్మలను తీసుకొచ్చి , బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడుతూ సందడి చేసి కలెక్టరేట్‌కు ప్రత్యేక శోభను తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ మహిళలతో బతుకమ్మ ఆట ఆడి ఉత్సవాన్ని తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగను కలెక్టర్ కార్యాలయంలో చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ , దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దిన ఉద్యానవన శాఖకు మొదటి , పంచాయతీ శాఖకు రెండవ, టీఎన్జీవో బ ృందానికి మూడవ బహుమతులను, ఇతర అన్ని శాఖలను అభినందించి ప్రత్యేక జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, డీఆర్‌ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు దేవకీదేవి, సువర్ణ శారద, కవిత, అమీనా బేగం, కలెక్టరేట్ ఏఓ, ఇతర శాఖల జిల్లా అధికారులు, తెలంగాణ సంస్క ృతిక సారధి కళాకారులు, అన్నిశాఖల మహిళా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి



నవతెలంగాణ-సిద్ధిపేట కలెక్టరేట్

మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, వేతనాలు పెంచాలని, గ్రామాల్లో విలేజ్ వాటర్ అసిస్టెంట్లుగా నియమిస్తున్న పంచాయతీ సిబ్బంది సినియార్టిని గుర్తించి వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలస్వామి మాట ్లాడుతూ... గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె పకృతి వనాలు, వైకుంఠధామాలు తదితర పనుల్లో నిత్యం శ్రమిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు ప్రజలకు సేవలందిస్తున్నారు.ఏండ్ల తరబడి విధులు నిర్వహిస్తున్నా నేటికీ పనికి భద్రత, శ్రమకు తగిన వేతనం, ఎలాంటి గుర్తింపుకు నోచుకోలేదు. ఇస్తున్నదే అతితక్కువ వేతనాలు. అవికూడ నెలల తరబడి చెల్లించక పోవడంతో కార్మికులు అప్పుల పాలై అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్రంలో ముఖ్యమైన దసర పండుగ పూట కూడా పంచాయతీ కార్మికులు పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామాల్లో మంచినీటి సరఫరాను 2023 జనవరి నుంచి గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పంప్ ఆపరేటర్లు ప్రజలకు సేవలంది స్తున్నారు. వీరి సేవలను ప్రభుత్వం గుర్తించాలని, విలేజ్ వాటర్ అసిస్టెంట్లుగా నియమిస్తున్న వారందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇతర ప్రభుత్వ శాఖాలలో చెల్లిస్తున్న వేతనాలను అమలు చేయాలని గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలని, కార్మికు లందరికి వేతనాలు పెంచాలని, పండుగ పూట పస్తులుం డకుండా బకాయి వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, వీలేజ్ వాటర్ అసిస్టెంట్లుగా నియమిస్తున్న పంచాయతీ సిబ్బంది సీనియార్టీని పరిగణలోకి తీసుకొని ఉద్యోగ భద్రతక ల్పించాలని, డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులను ఐక్యం చేసి రాబోయే రోజుల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటం ఉధ ృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సంద బోయిన ఎల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు చొప్పరి రవికుమార్, ఇప్పకాయల శోభ, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు అమ్ముల బాల నరసయ్య, కొండం సంజు,యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తునికి మహేష్, జిల్లా అధ్యక్షుడు బర్మా కొమరయ్య, యూనియన్ కోశాధికారి రాజనర్సి, నాయకులు కనకయ్య, బాలరాజు, సమ్మయ్య, రాజు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

- సిద్దిపేట సీపీ. డాక్టర్ బి.అనురాధ



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకొని సిది ్దపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, వీడియో గ్రాఫర్లకు షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట సీపీ. డాక్టర్. బి. అనురాధ తెలిపారు. పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21న వారోత్స వాలు నిర్వహించడం జరుగు తుందని, ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన 3 ఫోటోలతో పాటు, తక్కువ 3 నిమిషాలు గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20లోపు సిద్దిపేట సీపీ ఆఫీస్‌లో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10, 8 సైజ్ ఫోటోలను పోలీస్ పీఆర్‌ఓకు అందజేయాలన్నారు. ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన, ప్రక ృతి వైపరి త్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబం ధించి గత ఏడాది 2023 అక్టోబర్ నుంచి ప్రస్తుత ఏడాది అక్టోబర్ నెల వరకు తీసినవి మాత్రమే పంపించాల్సి వుంటుందని, మరిన్ని వివరాల కోసం 9440379237 నెంబర్ ద్వారా పీఆర్‌ఓను సంప్రదిం చాలన్నారు. జిల్లాస్థా యిలో ఫస్ట్, సెకండ్, థర్డ్‌గా నిలిచిన వారిని రాష్ట్రస్థాయి కాంపిటీషన్ కు పంపించడం జరుగుతుందన్నారు.

పద్యాలు సమాజానికి ఎంతో అవసరం



నవతెలంగాణ-సిద్దిపేట

పద్య సాహిత్యం సమాజానికి ఎంతో అవసరం అని అవధాని, పద్యసారస్వత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అవుసుల భానుప్రకాష్ అన్నారు. అవుసుల భానుప్రకాష్ రచించిన ట్రెండింగ్ పద్యాలు పుస్తక పరిచయ సభ వ్యాస మహర్షి యోగా సెంటర్లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలల నుంచి యువత, వ ృద్ధుల వరకు చదివే పుస్తకం ట్రెండింగ్ పద్యాలు అని అన్నారు. సమాజానికి పద్య సాహిత్యం ఎంతో అవసరామని, పద్యం ద్వారానే చిన్ననాటి బాలలు నీతి, నిజాయితీ, న్యాయం నేర్చుకుంటారని అన్నారు. కవి ఐతా చంద్రయ్య మాట్లాడుతూ.. సంస్కృతి, సాంప్రదా యాలకు అనుగుణంగా సాహిత్య రచనలు ఉండాలన్నారు. కవి కొమురవెల్లి అంజయ్య మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా రచనలు రావాలని, అందుకు ట్రెండింగ్ పద్యాలు దోహదపడతాయని అన్నారు. మరో కవి గోగులపాటి క ృష్ణ మోహన్ మాట్లాడుతూ.. పద్యం అంటే ప్రాచీనమైనది, గ్రాంథికమైనదికాదని, ఆధునికత కలిగి ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశం, వరుకోలు లక్ష్మయ్య, సింగీతం నరసింహారావు, సరస్వతి రామశర్మ, బస్వ రాజ్ కుమార్ తదితరులు మాట్లాడారు.

మైనర్ బాలికపై లైంగిక దాడి చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

బాలికపై లైంగిక దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని, దిశ చట్టాన్ని సమన్యాయంగా అన్ని కులాల వారికి అమలు చేయాలని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో సోమవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనర్ బాలికపై లైంగిక దాడి దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో మహిళలపై అఘయిత్యాలు పెట్రేగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో స్త్రీలకు భద్రత కరువైందని, స్త్రీల హక్కులు కాపాడుతున్నామని అనుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం బాధిత మహిళలకు న్యాయం చేయడంలో పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందని మండిపడ్డారు ఉన్నత వర్గాల మహిళలు, బాలిక విషయంలో ఒక లాగా, పేద బాధిత మహిళల విషయంలో ఒకలాగా వ్యవరిస్తుందని మండి పడ్డారు. ప్రియాంక రెడ్డి విషయంలో అమలు చేసిన దిశా చట్టం వరంగల్ , ఆసిఫాబాద్‌లకు చెందిన మానస, టేకు లక్ష్మి , బొమ్మల రామారంలో శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి ముగ్గురు బాలికలను లైంగిక దాడి చేసి హత్య చేసిన ఘటన, జిల్లాలో మైనర్ బాలిక ఘటన విషయంలో దిశా చట్టాన్ని ఎందుకు అమలు చేయడం లేదో సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పెద్దోళ్ల శ్రీనివాస్ యాదవ్, జ్యోతి బాబు, సుంచు రమేష్, ఎలకతుర్తి గణేష్ , జితేందర్, పవన్ కుమార్ పాల్గొన్నారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల అన్ని వర్గాల వారికి తీవ్ర అన్యాయం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

నేటి సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాలకు సామూహిక న్యాయం జరగాలంటే భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు సక్రమంగా అమలు కావాలని బీసీ సంగం గజ్వేల్ మండల అధ్యక్షుడు వల్లపు నర్సింలు అన్నారు. సోమవారం రిజర్వేషన్ల విషయం పై సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అణగారిన వర్గాలఅభ్యున్నత కోసం ప్రభుత్వాలు వారి జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు కల్పించిన అవసరం ఉందని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశామన్నారు. ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, విద్యార్థులకు డీఎస్సీలో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. సమాజంలో ఆరు శాతం ఉన్న ఉన్నత వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. 60 శాతం ఉన్న బీసీలకు 27 శాతం రిజర్వే షన్లు కల్పించడం పట్ల తీవ్ర అన్యాయం జరుగు తుంద ని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితి కల్పించడం రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దామాషా ప్రకారం వాళ్లకు రిజర్వేషన్లు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బలమైన శ్రీనివాస్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్ ,చారి, తదితరులు పాల్గొన్నారు.

వరిలో ఆకు చుట్టు పురుగు నివారణ చర్యలు పాటించాలి

- మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

వరిలో ఆకు చుట్టు పురుగు నివారణ రైతులు తగు చర్యలు చేపట్టాలని మండల వ్యసాయాధికారి డా. టి. నాగేందర్ రెడ్డి సూచించారు. మండలంలోని నర్సన్నపేట, మర్కుక్ గ్రామాల్లో పలు వరి ఆకు చుట్టూ పురుగు ఆశించిన వరి పొలాలను సోమవారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. వరిలో గొంగళి పురుగు ఆకులను వాటి చుట్టూ చుట్టుకొని పట్టు దారాలతో వరి ఆకంచులను జోడిస్తాయి. అప్పుడు ఇవి గొట్టంలా ముడుచుకొని ఉన్న ఆకు లోపల తిని ఈనెల మధ్య భాగాన ఒక పొడవాటి తెల్లటి పారదర్శక చారలను సృష్టిస్తాయన్నారు. కొన్నిసార్లు ఆకుల చివర నుంచి మొదలు వరకు ముడుచుకొని పోయి ఉంటాయని తెలిపారు. దీని నివారణకు పొటాకు దశలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్‌పీ. 2గ్రా.లు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 20 ఎస్‌సీ.0.4ఎంయల్ లేదా ఫ్లూబెండిమైడ్ 20 డబ్ల్యూడీజీ 0.25 గ్రా. లేదా ఫ్లూబెండిమైడ్ 48 ఎస్.సి. 0.1ఎంయల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలని సూచించారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు , రైతులు శివకుమార్ సింగ్, బీకంసింగ్, తదితరులున్నారు.

గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక మండల పరిధిలోని అచ్చుమాయిపల్లి గ్రామానికి చెందిన సిద్దిపేట మౌనిక, పర్షంనగర్ గ్రామానికి చెందిన పర్ష గౌతమీ, చీకోడ్ గ్రామానికి చెందిన నిమ్మ కల్యాణి అను గర్భిణీలకు చీర సార్లతో పాటు న్యూట్రిషన్ కిట్లను సోమవారం పలువురికి బీఆర్ఎస్ నాయకులతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణీల్లో రక్తహీనత, పోషకాహర లోపాన్ని నివారిం చేందుకు న్యూట్రిషన్ కిట్లు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. "మా ఇంటి మహాలక్ష్మి" కార్తీక అక్క సీమంతం కానుక కార్యక్రమం ద్వారా నియోజవర్గంలో 8 నెలలు దాటిన గర్భిణీలకు "టీమ్ కార్తిక ఫౌండేషన్ ద్వారా " న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రసవ సమయంలో తల్లి ఆరోగ్యంగా ఉండి పండంటి బిడ్డకు జన్మనివ్వాలనే ద ృఢ సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు జాలపల్లి రామచంద్రం, తాజా మాజీ సర్పంచ్ స్వప్న స్వామి, లక్ష్మారెడ్డి, సరుగు చంద్రం, ప్రసాద్, కామోజీ అనురాధ పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి నిదర్శనం బతుకమ్మ



నవతెలంగాణ- ములుగు

తెలంగాణ సంస్క ృతి, సాంప్రదాయాలకు నిదర్శనంగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు సామల నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి ములుగు మండలం అన్న సాగర్ లో రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలలో ఉత్తీర్ణులైన మహిళలకు, పిల్లలకు బహుమతులను అందజేశారు. అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ.. కుటుంబంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో రోటరీ పని చేస్తున్నదని చెప్పారు. అందరి మేలైన బ్రతుకును కోరుకునేదే బతుకమ్మ పర్వదినం అని చెప్పారు. ఈ బతుకమ్మ, దసరా సంబరాలు ప్రతి కుటుంబంలో వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ ఆర్థిక సమ ృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మహిళలు ఆడిన బతుకమ్మ కోలాటం అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో కోశాధికారి సాయిరెడ్డి, రోటరీ 3150 జోన్ 3 చైర్మెన్లు కొడాలి చంటి, కుంట కరుణాకర్ రెడ్డి, జగదీశ్వర్, పూర్వ అధ్యక్షులు డాక్టర్ పురుషోత్తం, డాక్టర్ ఆనంద్ రెడ్డి, కడపల నరసింహారెడ్డి, ఏనుగు బాపురెడ్డి, క్లబ్ సభ్యులు అశోక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరేందర్ రెడ్డిలతోపాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ఆవరణలో ఆసుపత్రి సిబ్బంది బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా సంతోషంగా, ఆనందంగా చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఆడపడుచులకు ముందుగా బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు అని, తెలంగాణ సంస్క ృతి, సాంప్రదాయాలకు నిలువెత్తు రూపమే ఈ బతుకమ్మ పండుగ అని రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని గౌరమ్మ అనుగ్రహంతో అందరూ బాగుండాలని వేడుకున్నామని అన్నారు. ఈ వేడుకలో ఆసుపత్రి సిబంది పాల్గొన్నారు.